**విలేకరులు కావలెను**

మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189



TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA





హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల,సిద్దిపేట  మంగళవారం 3 జూన్ 2025 పేజీలు : 8 వెల : 2.00


## తెలంగాణలో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో కీలక ప్రకటన

## మహిళా సంఘాల కోసం ప్రత్యేక స్కీమ్



తెలంగాణ వచ్చిన 10 ఏళ్ల తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చే సమయానికి ఆర్థిక వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. నిర్లక్ష్యానికి గురైన వ్యవస్థలను తాము చక్కదిద్దుతున్నట్లు చెప్పారు. సికింద్రాబాద్‌లోని పెరేడ్ గ్రౌండ్‌లో రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రావతరణ వేడుకలు నిర్వహించింది. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు మహిళలు మూల స్తంభాలని తెలిపారు. మహిళా సంఘాలకు క్యూఆర్ కోడ్ కూడిన కార్డులు ఇవ్వాలని భావిస్తున్నామని చెప్పారు. క్యూఆర్ కోడ్ కార్డు ఉన్న మహిళలకు ఉచితంగా వైద్య పరీక్షలు చేయించే పథకాన్ని తీసుకువస్తామని అన్నారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రజాప్రభుత్వం కార్యక్రమాలు చేపట్టిందని రేవంత్ రెడ్డి చెప్పారు. సివిల్స్‌కి ఎంపికైన వారికి లక్ష రూపాయల ప్రోత్సాహం ఇస్తున్నామని తెలిపారు. విద్యార్థుల్లో నైపుణ్యాలు పెంచేందుకు యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేశామని చెప్పారు. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే రైతులకు రూ.2 లక్షలలోపు రుణాలు మాఫీ చేశామని అన్నారు.

## మంచి మనసును చాటుకున్న కాజీపేట ఏసీపీ ప్రశాంత్ రెడ్డి



**జమ్మికుంట, జూన్ 2(మనవార్త)** హనుమకొండ జిల్లా కాజీపేట లో ఏసీపీగా బాధ్యతలు నిర్వహిస్తున్న ప్రశాంత్ రెడ్డి హుజురాబాద్ నియోజకవర్గం జమ్మికుంటలో పలు కార్యక్రమాలకు హాజరయ్యారు. అనంతరం తిరిగి వెళుతుండగా జమ్మికుంట గాంధీ చౌరస్తాలో రాచపల్లి వెంకటయ్య అనే వృద్ధుడు (70 ) మండుటెండలో తన వృత్తిగా చెప్పులు కుట్టుకుంటు ఎండలో ఉండగా ఇది చూసి చలించి పోయిన ప్రశాంత్ రెడ్డి వెంటనే ఆగి, ఆ వృద్ధుడి యొక్క వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆ వృద్ధుడి భార్య చనిపోయిందని, ఇద్దరు కుమారులు ఉన్నారని,కుమారుల పరిస్థితి కూడా బాగాలేదని అన్నారు. ఇద్దరు బిడ్డల పెళ్లిళ్లు చేసి పంపించానాని తెలిపారు. తనకి ఉండడానికి ఇల్లు కూడా లేదు అని ఇక్కడ చెప్పులు కుట్టుకుంటూ జమ్మికుంట బస్టాండ్ “లో పడుకుంటానని ప్రశాంత్ రెడ్డికి వివరించారు. ఈ విషయం విన్న వెంటనే ప్రశాంత్ రెడ్డి ఆ వృద్ధుని పరిస్థితిని అర్థం చేసుకుని తనకి 2,000 ఆర్థిక సహాయం చేశారు. ఇకపై తన భాధ్యతలు నేను తీసుకుంటానని, శాయంపేట స్థానిక నాయకులకు ఫోన్ చేసి వెంకటయ్యకు ఒక చిన్న గృహం అక్కడ ఏర్పాటు చేయాలని దానికి సంబంధించిన ఖర్చు ప్రశాంత్ రెడ్డి పెట్టుకుంటానని తెలిపారు. మానవత్వానికి మరో పేరు అయినా ఏసీపీ ప్రశాంత్ రెడ్డి ని అక్కడ ఉన్న స్థానికులు చూసి హర్షం వ్యక్తం చేశారు.

## బిజిగిర్ షరీఫ్ దర్గాను సందర్శించిన ఏసీపీ మాధవి



**జమ్మికుంట,జూన్ 2 (మనవార్త)** కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలంలోని బిజిగిర్ షరీఫ్ గ్రామంలో హజ్రత్ సయ్యద్ ఇంకుషావలి రహమతుల్లా అలై దర్గా ఉర్సు ఉత్సవాలు ఈనెల ఏడో తేదీ శనివారం నుండి ప్రారంభం కానున్నది. ఈ సందర్భంగా హుజురాబాద్ ఏసీపీ మాధవి, జమ్మికుంట పట్టణ సిఐ ఎస్.రామకృష్ణ గౌడ్ దర్గా ను సందర్శించి దర్గా వద్ద ట్రాఫిక్ నియంత్రణ గురించి మరియు బందోబస్తు గురించి కమిటీ కి సలహాలు,సూచనలు చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగు జాగ్రత్తలు చేపట్టాలని కోరారు. ఈ సందర్భంగా దర్గా కమిటీ హుజురాబాద్ ఏసిపి మాధవి ని శాలువాతో సన్మానించినారు. ఈ కార్యక్రమంలో దర్గా కమిటీ అధ్యక్షుడు మొహమ్మద్ ఇక్బాల్,దర్గా కమిటీ ఉపాధ్యక్షుడు మొహమ్మద్ అబ్దుల్ కరీం,దర్గా కమిటీ కార్యనిర్వాహణ అధ్యక్షుడు మొహమ్మద్ తౌఫిక్ హుస్సేన్,దర్గా కమిటీ కార్యదర్శి మొహమ్మద్ జమాల్ అష్రఫ్,దర్గా కమిటీ సంయుక్త కార్యదర్శి మహమ్మద్ నయీముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం రోజు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరి పత్రాల పంపిణి



**-కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో నెరవేరుతున్న పేదవాడి సొంతింటి కల ...**

**-దశాబ్ద కాలం తర్వాత ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను లబ్ధిదారులకు అందజేసిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి...**

**పరకాల ,జూన్02 (మన వార్త ప్రతినిధి రమేష్)** పరకాల పట్టణ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు నందు పరకాల నియోజకవర్గం లోని అర్హులైన లబ్ధిదారులకు జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య, కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాంరెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షులు దొమ్మటి సాంబయ్య , అధికారులతో కలిసి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరి పత్రాలను పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం రోజు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్ కాపీలను పంపిణీ చేయడం సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు అర్థమయ్యే విధంగా స్టాల్స్, ఫ్లెక్సీల రూపంలో ఏర్పాటు చేసిన వారిని అధికారులతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. ఇప్పటివరకు నియోజకవర్గ వ్యాప్తంగా 3500 ఇందిరమ్మ ఇండ్లు,కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ లో భూములు కోల్పోయిన బాధితులకు 863 ఇండ్లు మంజూరు అయ్యాయని తెలిపారు. పేదింటి సొంత కళ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలోనే సాధ్యమవుతుంది,గత ప్రభుత్వ పాలకుల నిర్వాహకం వల్ల ధనిక రాష్ట్రం అప్పుల కుప్పగా మారిందని అన్నారు. భారత దేశంలోనే రూ.5 లక్షలతో నిరుపేదల సొంతింటి కల నెరవేర్చే ఏకైక పథకం అని అన్నారు. తెలంగాణ స్ఫూర్తిని తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న వారిని అభినందిస్తూ అమరులైన వారికి నివాళులర్పిస్తూ పండుగ వాతావరణం లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం అని అన్నారు. పరకాల నియోజకవర్గంలోని అర్హులైన లబ్ధిదారులకు ప్రాధాన్యత క్రమంలో దశలవారీగా ఇందిరమ్మ ఇండ్లను అందజేస్తామన్నారు. తెలంగాణ రాష్ట్రం ఇస్తే ఆంధ్రాలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా తుడిచిపెట్టుకు పోతుందని అన్నప్పటికీ కూడాతెలంగాణ రాష్ట్రం ఇచ్చింది తల్లి సోనియమ్మ అని,పార్లమెంటులో బిల్లు పెట్టినప్పుడు ఫామ్ హౌస్ లో పడుకున్నావారు,తెలంగాణ తెచ్చింది మేమే అని కొన్ని సంవత్సరాలు పాలిచ్చి ఇదంతా దోచుకుని దనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చారు అని తెలిపారు. తెలంగాణ వస్తే రైతులు బాగుపడతారని ఆశిస్తే ఐదు ఆత్మహత్యలలో దేశంలోనే మూడవ స్థానంలో బీఆర్ఎస్ పాలకులు తెలంగాణను నిలిపారు అని అన్నారు.

## ఢిల్లీ హైకోర్టు కరోనా వ్యాప్తిపై కీలక వ్యాఖ్యలు...




దేశవ్యాప్తంగా తలన కేసులు తిరుగుతున్న సందర్భం తెలిసిందే. ఢిల్లీలో 294 యాక్టివ్ కేసులు ఉన్నట్లు సమాచారం. ఈ క్రమంలో ఢిల్లీ హైకోర్టు కరోనా వ్యాప్తిపై కీలక వ్యాఖ్యలు చేసింది. కరోనా ఇంకా ముగియలేదని... 6 వారాల్లోగా కరోనా శాంపిల్ కలెక్షన్, ట్రాన్స్పోర్టేషన్, పరీక్ష విధానంపై నివేదిక ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది కోర్టు.

## అన్నపూర్ణ సేవాసమితి ఆధ్వర్యంలో

## ఏసీపీ మాధవి, సీఐ రామకృష్ణ లకు ఘన సన్మానం



**జమ్మికుంట, జూన్ 2(మనవార్త)** కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో విశ్వేశ్వర ఆలయం బొమ్మల గుడి లో అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న నిత్య అన్నదాన సేవా కార్యక్రమం లో భాగంగా సోమవారం రోజున హుజరాబాద్ ఏసిపి వి. మాధవి, జమ్మికుంట సీఐ రామకృష్ణ పాల్గొని అన్నప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా ఆలయ ట్రస్ట్ కార్య నిర్వాహకులు కొండూరి దుర్గాప్రసాద్,అన్నపూర్ణ సేవా సమితి సభ్యులు హుజురాబాద్ ఎసిపి మాధవి పట్టణ సీఐ రామకృష్ణ లను శాలువలతో సత్కరించడం జరిగినది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ కార్య నిర్వాహకులు కొండూరి దుర్గాప్రసాద్,అన్నపూర్ణ సేవా సమితి సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.


మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికా QR కోడ్‌ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA


నైరుతి రుతు పవనాలు మందగమనం

## మళ్లీ పెరిగిన ఎండలు



ఒక్కసారిగా రెండు తెలుగు రాష్ట్రాల్లో ఎండలు పెరిగాయి. రానున్న రెండు రోజులు ఈ జిల్లాల్లో అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ హెచ్చరించింది. నైరుతి రుతు పవనాల విస్తరణతో ఏపీ, తెలంగాణలో మోస్తరు నుంచి భారీ వర్షాలు పడటంతో వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. రోహిణి కార్తె మొదలయ్యే సమయంలో వర్షాలు ప్రారంభం కావడంతో ఈ వేసవిలో ఆ ప్రభావం కన్పించలేదు. అయితే ఇప్పుడు వాతావరణంలో మార్పు వచ్చింది. నైరుతి రుతు పవనాలు మందగించాయి. దాంతో వర్షాలు తగ్గడమే కాకుండా పశ్చిమ దిశ నుంచి వేడి పొడి గాలులు మొదలయ్యాయి. అటు ఎండలు కూడా తీవ్రంగా పెరిగాయి. అత్యధిక ప్రాంతాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రత 41-42 డిగ్రీలు నమోదవుతోంది. ఇవాళ జూన్ 2వ తేదీన ఏపీలోని కోస్తాంధ్ర, రాయలసీమ జిల్లాల్లోనూ, తెలంగాణ జిల్లాల్లోనూ పగటి ఉష్ణోగ్రత పెరిగింది. ఎండల తీవ్రత పెరిగింది.మరో వైపు రానున్న 24 గంటల్లో కోస్తాంధ్ర, రాయలసీమ జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో వర్షాలు పడనున్నాయని ఐఎండీ తెలిపింది. కొన్ని ప్రాంతాల్లో ఎండల తీవ్రత కూడా కొనసాగనుంది. అల్లూరి సీతారామరాజు, ఏలూరు జిల్లాల్లో మోస్తరు వర్షాలు పడవచ్చు. ఇక విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, ఉభయ గోదావరి, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, ప్రకాశం, నంద్యాల, నెల్లూరు, పల్నాడు జిల్లాల్లో తేలికపాటి వర్షాలు పడనున్నాయి. తెలంగాణలో కూడా ఇవాళ, రేపు మోస్తరు వర్షాలు పడే సూచనలు ఉన్నాయి. ఇటు వర్షాలు అటు ఎండలతో భిన్నమైన వాతావరణం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. ఎండలు పెరగడంతో ఉక్కపోత పెరిగింది. వచ్చే మూడు నాలుగు రోజులు వాతావరణం ఇలానే ఉంటుందని వాతావరణ శాఖ వెల్లడించింది.

## పాండురంగపురం గ్రామపంచాయతీలో తెలంగాణ ఆవిర్భావ సంబరాలు



**భద్రాద్రి కొత్తగూడెం జూన్ 2 (మన వార్త ప్రతినిధి )**
పాండురంగాపురం గ్రామపంచాయతీలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జండా ఆవిష్కరణ చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రెటరీ మరియు డాక్టర్ గణేష్ గారు మరియు గ్రామ పెద్దలు మాజీ పెద్దమ్మ గుడి ధర్మకర్త ఆడెపు చిన్న వెంకటరామయ్య మరియు పంచాయతీ వర్కర్స్ బాల బాలికలు పాల్గొని తెలంగాణ జెండా ఆవిష్కరణ ము చేయటం జరిగినది పాండురంగాపురం గ్రామపంచాయతీ మరియు పశువుల హాస్పిటల్ లో జరిగినది.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన పలువురు యువకులు



**-కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎం ఎల్ ఏ సత్యం..**

**కొడిమ్యాల: జూన్ 2 మన వార్త ప్రతినిధి శ్రీనివాస్**
కొడిమ్యాల మండల కేంద్రానికి చెందిన 30 మంది యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం గారు అందిస్తున్న ప్రజారంజక పాలనకు ఆకర్షితులై చొప్పదండి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మార్కెట్ చైర్మన్ కొత్తూరు మహేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం గారు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపునకు కృషి చేయడంతో పాటు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలిపారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం త్వరితగతిన పూర్తి చెయ్యాలి



**-ఎంపిడిఓ స్వరూప..**

**కొడిమ్యాల:జూన్ 2 మన వార్త ప్రతినిధి శ్రీనివాస్**
కొడిమ్యాల మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం భూమి పూజ చేసిన ఎంపీడీఓ ఎ. స్వరూప గారు ప్రారంభించారు కొడిమ్యాల మండలంలో 444 ఇండ్ల మంజూరు చెయ్యడం జరిగిందని ఈ నెల 9 లోపు భూమి పూజ కార్యక్రమాలు కంప్లిట్ చేసుకొని పనులను ప్రారంభించుకొని నిర్మాణం త్వరతగతిన పూర్తి చెయ్యాలని సూచించారు అర్హులైన ప్రతి ఒక్కరికి ఇళ్ళు ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకొంటుందని తెలిపారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కమిటీ ఉపాధ్యక్షులు గడ్డం జీవన్ రెడ్డి,మండల అధ్యక్షులు చిలువెరీ నారాయణ గౌడ్,ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాశం కిషన్ రెడ్డి, నేరెళ్ల మోహన్, ఎంపీవో వెంకటేష్, గృహ నిర్మాణ ఏఈ సింధు,గ్రామ పంచాయతీ ఈవో వంశీ తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




**మల్యాల, జూన్ 02(మన వార్త ప్రతినిధి)**
మల్యాల మండలంలో సోమవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామపంచాయతీ ఆవరణలో ఈవో శ్రీకాంత్ మొదట తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలవేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి స్వీట్లు పంపిణీ చేశారు. మండలంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో ఎంపీడీవో స్వాతి, ఎమ్మార్వో వసంత, సీఐ నీలం రవి, ఎస్సై నరేష్ కుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం అమరుల త్యాగాలను గుర్తుచేసుకొని వారికి ఘనంగా నివాళులర్పించారు.

## తెలంగాణ అమరవీరులకు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఘన నివాళి



**వేములవాడ , జూన్ 02 (మన వార్త ప్రతినిధి నందు రావు)**
తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా తెలంగాణ అమరవీరులకు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సోమవారం ఘనంగా నివాళులు అర్పించారు. సిరిసిల్ల పట్టణంలోని పాత బస్ స్టాండ్ సమీపంలోని తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద తెలంగాణ అమరవీరులకు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూప రెడ్డి, ఎస్పీ మహేష్ బి గితే తదితరులు నివాళులు అర్పించారు.

## స్వరాజ్ జ్ఞాపకార్థం బెంచీలను పంపిణీ చేసిన కుటుంబ సభ్యులు



**జహీరాబాద్, జూన్ 2 (మన వార్త):**
పేద విద్యార్థులు చదువుకునే ప్రభుత్వ పాఠశాలకు బెంచీలను పంపిణీ చేసి, కీర్తి శేషులు స్వరాజ్ కుటుంబ సభ్యులు తమ ఔదార్యాన్ని చాటుకున్నారని కోహీర్ ఎస్ఐ సతీష్ కుమార్ అన్నారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గ కోహీర్ మండలం రాజనెల్లి గ్రామ వాస్తవ్యులు కీ.శే. లు స్వరాజ్ భార్య టీ సభిత, కుమార్తె టి హనా ప్రియాంక, కుమారులు టి మోసెస్ అభిషేక్, టి అభినవ్ డానియేల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎస్ఐ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు ఇష్టంతో కష్టపడి చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ పంచాయతీ కార్యదర్శి, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు స్వరాజ్ కుటుంబ సభ్యులను అభినందించి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామస్తులు ధనరాజ్, ప్రకాష్, యేసయ్య, అంతయ్య, రాజు, నారాయణ, ఏవన్, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఎంఎంఆర్ యూత్ వింగ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు



**మల్కాజ్గిరి జిల్లా జూన్ 2 మన వార్త జిల్లా ప్రతినిధి అంతోని** : మల్కాజ్గిరి జిల్లా అల్వాల్ సర్కిల్ లోని 133 డివిజన్ మచ్చ బొల్లారం ప్రభుత్వ పాఠశాల ఎదుట మర్రి రాజశేఖర్ రెడ్డి యూత్ వింగ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి రావడంతో పెద్ద ఎత్తున బాణసంచారాల తో స్వాగతం పలికారు. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు,కేక్ కట్ చేసి కార్యకర్తలతో కలిసి సంబరాలలో పాల్గొన్నారు.తెలంగాణ సాధనను గుర్తు చేసుకున్నారు,అనంతరం ఆయన మాట్లాడుతూ, తెలంగాణ కోసం చేసిన పోరాటం కేవలం రాజకీయ పోరాటం మాత్రమే కాదు అది మన నిండు నూరేళ్ల ఆకాంక్షల కోసం జరిగిన ఉద్యమం తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడంలో మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు దృఢ నిశ్చయం వల్లే జూన్ 2న మనం ఈ వేడుకలు జరుపుకో గలుగుతున్నాము, ఆయనకు ఈ ప్రత్యేక రోజున శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ సాధన కోసం వందల సంఖ్యలో యువకులు తమ ప్రాణాలు అర్పించిన అమరవీరుల త్యాగాలను మనం ఎప్పటికీ మర్చిపోలేము అని అన్నారు.కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రానికి ఎన్నో సంక్షేమ పథకాలు అందుబాటులోకి వచ్చాయి ఉద్యమ సమయంలో చేసిన సంకల్పంతోనే రాష్ట్రాన్ని సాధించగలిగాము అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ కార్పొరేటర్లు సబిత అనిల్ కిషోర్,శాంతి శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు ఉద్యమకారులు గొట్టుముక్కల శ్రీనివాస్ గౌడ్, ఢిల్లీ పరమేష్,డోలి రమేష్,మర్రి రాజశేఖర్ రెడ్డి యూత్ వింగ్ 133 డివిజన్ జావిద్ మైనారిటీ ప్రెసిడెంట్,సందీప్ రెడ్డి 133 డివిజన్ యూత్ ప్రెసిడెంట్, దేవేందర్ డివిజన్ యూత్ వైస్ ప్రెసిడెంట్, సతీష్ 133 డివిజన్ ఎస్సీ సెల్ ప్రెసిడెంట్,హనుమాన్ చారి అల్వాల్ సర్కిల్ ఆర్గనైజర్, నరేష్ ఉద్యమకారుడు, మనోజ్ ఎస్సీ సెల్ వైస్ ప్రెసిడెంట్, అఫ్జల్ 133 డివిజన్ మైనారిటీ వైస్ ప్రెసిడెంట్, మహేష్ ఎస్సీ సెల్ జనరల్ సెక్రెటరీ, వెంకట్ గంగా అవెన్యూ వైస్ ప్రెసిడెంట్,ఉమేష్ శివ శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## బీరప్ప స్వామి, కామరాతి దేవి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్



**మల్యాల. జూన్ 02(మన వార్త ప్రతినిధి)**
మల్యాల మండలం మానాల గ్రామంలో బీరప్ప స్వామి, కామరాతి దేవి కళ్యాణ మహోత్సవానికి చొప్పదండి మాజీ శాసన సభ్యులు సుంకె రవిశంకర్,హాజరు కాగా ఆలయ కమిటీ సభ్యులు శాలువా కప్పి ఆహ్వానం పలికారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం సుంకె రవిశంకర్ మాట్లాడుతూ శ్రీ బీరప్ప కామరాతి స్వామి అమ్మవార్ల కల్యాణ మహోత్సవాలకి ఆహ్వానం పలికిన గొల్ల కురుమ ఆలయ కమిటీ సోదరులందరికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.పూర్వ కాలం నాటినుండి ఇటువంటి ఆచార సంప్రదాయాలు పాటించడం ఎంతో గొప్ప విషయమని నేడు ఇటువంటి కార్యక్రమాలు జరపడంలో పల్లెలు పట్టుకొమ్మలుగా నిలుస్తున్నాయని, ఆస్వామి అమ్మవార్ల దయతో అందరు సుభిక్షంగా అష్టఐశ్వర్యలతో ఉండాలని ఆ స్వామివారిని కోరుకున్నట్లు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు జనగాం శ్రీనివాస్, కురుమ సంఘం అధ్యక్షులు తిరుపతి, ఉపాధ్యక్షులు మధు, మాజీ ఉపసర్పంచ్ రాజన్న, శేఖర్, రాకేష్, తిరుపతి, కురుమ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు




**-జాతీయ జెండాను ఆవిష్కరించిన ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్..**

**-లబ్ధిదారులకు పథకాలు పంపిణీ, అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు..**

**వేములవాడ , జూన్ 02 (మన వార్త ప్రతినిధి నందు రావు)**
తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను వైభవంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను జిల్లా పోలీస్ భవన్ సమీపంలోని పరేడ్ గ్రౌండ్ లో సోమవారం నిర్వహించగా, ముఖ్యఅతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ హాజరయ్యారు. ముందుగా సిరిసిల్లలోని పాత బస్ స్టాండ్ సమీపంలోని తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బి గితే తదితరులతో కలిసి నివాళులర్పించారు. అనంతరం పరేడ్ గ్రౌండ్లో జాతీయ జెండాను ఆవిష్కరించి పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా తన సందేశాన్ని వినిపించారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.జిల్లాలోని 110 స్వశక్తి సంఘాలకు 102 కోట్ల 45 లక్షల బ్యాంక్ లింకేజీ రుణాలను పంపిణీ చేశారు. ప్రొఫెసర్ జయ శంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం వారి ఆధ్వర్యంలో ప్రతి గ్రామానికి నాణ్యమైన విధానం %-% రైతన్నకు నేస్తం( యథా బీజం తథా సస్యం) పేరిట వానాకాలం 2025లో నాణ్యమైన విత్తనాలను పలువురు రైతులకు అందజేశారు. టీ ప్రైడ్ పథకం కింద 42 మంది ఎస్సీ, ఎస్టీ లబ్దిదారులకు 1 కోటి 85 లక్షల సబ్సిడీ మంజూరు పత్రాలు పంపిణీ చేశారు.శకటాల ప్రదర్శన రవాణా శాఖ, ఆర్టీసీ ఆధ్వర్యంలో శకటాలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆయా శాఖల ఆధ్వర్యంలో అందించే సేవలు, పథకాలపై వివరించారు.కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూపరెడ్డి వేములవాడ సిరిసిల్ల ఆర్డీవోలు రాధాబాయి వెంకటేశ్వర్లు, అడిషనల్ ఎస్పీ చంద్రయ్య డిఎస్పి చంద్రశేఖర్ రెడ్డి,సిరిసిల్ల తహసిల్దార్ మహేష్ కుమార్ మున్సిపల్ కమిషనర్లు వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ రాజన్నను దర్శించుకున్న రాష్ట్ర దేవాలయ ధర్మాదాయ శాఖ కమిషనర్ ఎస్. వెంకట్రావు ఐఏఎస్



**వేములవాడ , జూన్ 02 (మన వార్త ప్రతినిధి నందు రావు)**
రాజరాజేశ్వర స్వామి వారిని దేవాదాయ శాఖ కమీషనర్ కుటుంబ సమేతంగా రాజన్నను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి కోడె మొక్కుచెల్లించుకున్నారు. ఆలయ సాంప్రదాయం ప్రకారం పూర్ణ కుంభంతో ఆలయ అర్చకులు స్వాగతం పలికారు. స్వామి వారి కళ్యాణమండపములో ఆలయ అర్చకులు కమిషనర్ దంపతులకు వేదోక్త ఆశీర్వాదం అందించగా, అనంతరం ఈ వో కే. వినోద్ శేష వస్త్రం కప్పి లడ్డు ప్రసాదం అందజేశారు.వారి వెంట ఆలయ సిబ్బంది ఉన్నారు.

## తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించిన మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి


**చిన్న శంకరంపేటజూన్ 2(మన వార్త ప్రతినిధి నరేందర్)**
14 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం ఎంతోమంది అమరుల త్యాగపలమే తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం అని మెదక్ మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు పద్మాదేవేందర్ రెడ్డి అన్నారు, తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు, చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద మెదక్ మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు పద్మ దేవేందర్ రెడ్డి, అమరవీరులకు నివాళులర్పించారు అనంతరం ఆమె మాట్లాడుతూ 14 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం చేసి తెచ్చిన తెలంగాణను 10 సంవత్సరాల పాలనలో ప్రజలంతా సంతోషంగా ఉండే విధంగా పాలించి తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచిన ఘనత కేసిఆర్ దేనని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక రైతులు ఎంతో సంతోషంగా ఉన్నారని, ఉచిత విద్యుత్తు, రైతుబంధు, రైతు భీమ, వంటి పథకాలతో రైతులకు ఎంతో మేలు చేయడం జరిగిందని ఆమె తెలిపారు, ప్రస్తుత ప్రభుత్వం ఏర్పాటయి రెండు సంవత్సరాల లోపే రైతులకు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతుందని, కరెంటు కష్టాలు మొదలయ్యాయని, రైతులకు వెంటనే భరోసా కల్పించి భరోసా ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు, ప్రస్తుత ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని ఎలా పరిపాలించాలో కూడా అర్థం కావడం లేదని, తెలంగాణ రాష్ట్రాన్ని కెసిఆర్ 10 సంవత్సరాలు పాలిస్తే ప్రజలు ఎంతో సంతోషంగా ఉన్నారని ప్రస్తుతం చాలా ఇబ్బందులు ఇక్కట్లు ఎదుర్కొంటున్నారని, ప్రజలను ఏ విధంగా సంతోషంగా ఉంచాలో కూడా ఈ ప్రభుత్వానికి తెలవడం లేదని ఆమె మండిపడ్డారు, ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు రాజు, మాజీ ఎంపీపీ ఉపాధ్యక్షులు సత్యనారాయణ గౌడ్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపిటిసి ఏమ వెంకటేశం, బి ఆర్ ఎస్ నాయకులు లక్ష్మారెడ్డి, గొండ స్వామి, సుధాకర్ నాయక్, స్వామి రాజ్, ప్రభాకర్, రవీందర్ రెడ్డి, బాగా రెడ్డి, లాలు నాయక్, తదితరులు పాల్గొన్నారు

## స్వరాజ్ జ్ఞాపకార్థం బెంచీలను పంపిణీ చేసిన కుటుంబ సభ్యులు



**జహీరాబాద్, జూన్ 2 (మన వార్త):** పేద విద్యార్థులు చదువుకునే ప్రభుత్వ పాఠశాలకు బెంచీలను పంపిణీ చేసి, కీర్తి శేషులు స్వరాజ్ కుటుంబ సభ్యులు తమ ఔదార్యాన్ని చాటుకున్నారని కోహీర్ ఎస్ఐ నతీష్ కుమార్ అన్నారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గ కోహీర్ మండలం రాజనెల్లి గ్రామ వాస్తవ్యులు కీ.శే. లు స్వరాజ్ భార్య టీ సభిత, కుమార్తె టి హనా ప్రియాంక, కుమారులు టి మోసెస్ అభిషేక్, టి అభినవ్ డానియేల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎస్ఐ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు ఇష్టంతో కష్టపడి చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ పంచాయతీ కార్యదర్శి, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు స్వరాజ్ కుటుంబ సభ్యులను అభినందించి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామస్తులు ధనరాజ్, ప్రకాష్, యేసయ్య, అంతయ్య, రాజు, నారాయణ, ఏవన్, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## తల్లి తండ్రిని కోల్పోయిన పిల్లలు



**– అనాధలుగా మారిన ఇద్దరు పిల్లలు..**

**గజ్వేల్ జూన్ 02 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**
సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని మల్లన్న సాగర్ ఆర్ అండ్ ఆర్ కాలనీ పల్లెపహాడ్ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన రమేష్ అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. సంవత్సరం క్రితం వారి భార్య కూడా అనారోగ్యంతో మృతి చెందడంతో ఇద్దరు కొడుకులు అనాధలైనారు. ఒకరు 9 సంవత్సరాలు, రెండవ కొడుకు 6 సంవత్సరాలు వీరిది నిరుపేద కుటుంబం కాగా రెక్క ఆడితే గాని పూట గడవని పరిస్థితి వారిది. భార్యను మర్చిపోలేని భర్త సంవత్సరం నుండి భార్య జ్ఞాపకలతోనే గడుపుతూ వారి పిల్లలు పోషించుకుంటూ అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ ఇద్దరు పిల్లలు అనాధలుగా మారారు. తండ్రిని ఎలాగైనా బతికించుకోవాలని చూసిన పిల్లలు పేదరికం వెంటాడడంతో తండ్రికి మెరుగైన వైద్యం చేపించలేకపోయామని తండ్రి మీద పడి కన్నీరు మున్నీరు అయ్యారు. తల్లి తండ్రి లేని పిల్లల దుఃఖాన్ని చూస్తూ ఈ కష్టం పరాయి వారికి కూడా రాకూడదని గ్రామంలోని ప్రజలు పిల్లల బాధను చూసి శోకసముద్రంలో మునిగిపోయారు. తండ్రి మృతి చెందిన పిల్లలకు సహాయం చేయడానికి గ్రామంలోని ప్రజలు, గ్రామ పెద్దమనుషులు, నాయకులు, యూత్ సంఘాలు ఎవరికి ఎంత తోచితే అంత డబ్బులను కుటుంబ సభ్యులకు అందజేసి మానవత్వం చాటుకున్నారు. ఈ డబ్బులతో వారి తండ్రి అంతక్రియలకు ఉపయోగపడతాయని తెలిపారు. అలాగే ఎవరైనా ఈ పిల్లలకు ఆర్థిక సహాయం చేసి పిల్లల్ని ఆదుకోవాలని గ్రామ ప్రజలు తెలిపారు.

## వేరు వేరు చిత్ర పటాలతో రాష్ట్ర అవతరణ దినోత్సవం



**జహీరాబాద్, జూన్ 2 (మన వార్త):** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని జహీరాబాద్ లో ఘనంగా జరుపుకున్నారు. జహీరాబాద్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, తహసీల్దారు, ఎంపిడివో, పురపాలక సంఘం, పోలీస్ స్టేషన్, రోడ్లు మరియు భవనాలు, ప్రభుత్వ పాఠశాలలు, తదితర ప్రభుత్వ కార్యాలయాలు, రాజకీయ పార్టీల కార్యాలయాల ఆవరణలో జాతీయ ఝండాను ఎగురవేసి తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని జరుపుకున్నారు. రాష్ట్ర అవతరణ దినోత్సవంలో ఝండావిష్కరణ సందర్భంగా ఎవరికి నచ్చిన రీతిలో వారు, వేరు వేరు రూపాలతో ఉన్న తెలంగాణ తల్లి ఊహా చిత్ర పటాలను, భారత మాత ఊహా చిత్ర పటాన్ని, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్, స్వాతంత్రోధ్యమ నాయకులు గాంధీ చిత్ర పాటలను ఏర్పాటు చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో రూపు దిద్దుకున్న తెలంగాణ తల్లి ఊహా చిత్ర పటాన్ని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేయగా, ప్రభుత్వ కార్యాలయాలలో మాత్రం కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో రూపు దిద్దుకున్న తెలంగాణా తల్లి ఊహా చిత్ర పటాన్ని, డాక్టర్ అంబేద్కర్, గాంధీ చిత్ర పటాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు జరిగిన ఉద్యమాలను, తెలంగాణ అమర వీరుల త్యాగాలను గుర్తు చేసుకున్నారు.


### తెలంగాణ అవతరణ దినోత్సవ సందర్భంగా ఇందిరమ్మ ఇండ్ల భూమిపూజ కార్యక్రమం



**–మార్కెట్ కమిటీ చైర్మన్ కుడ్మేత విశ్వనాథ్ రావు..**

**జైనూర్ జూన్ 2 ( మాన వార్త )** ప్రతినిధి సిర్పూర్ (యూ) మండలంలోని తుమ్రీ గూడ మరియు ధానోరా గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, “రాష్ట్రంలో గృహ నిర్మాణాల కలను నిజం చేస్తూ, పేదలకు నిజమైన న్యాయం చేస్తున్న రేవంత్ రెడ్డి గారు ప్రజల హృదయాల్లో నిలిచిపోయారు. ఇది కేవలం నిర్మాణం కాదు, ఇది పేదల గౌరవానికి నిదర్శనం,” అని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం పునఃప్రారంభం కావడం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా వేలాది పేద కుటుంబాలకు ఆదరణ లభించనున్నదని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ పేదల సంక్షేమం కోసం ఎల్లప్పుడూ అంకితభావంతో పనిచేస్తుందని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## రెండో విడత డిగ్రీ అడ్మీషన్లు..



**జమ్మికుంట, జూన్ 02( మన వార్త ప్రతినిధి):**
జమ్మికుంట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2025-26 విద్యా సంవత్సరంకుగాను రెండో విడత డిగ్రీ అడ్మీషన్లు కొనసాగుతున్నాయని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.బి. రమేష్ తెలిపారు. దోస్త్ లో జూన్ 08 వరకు రిజిస్ట్రేషన్ చేసుకొగలరని తెలిపారు. అదే విధంగా జమ్మికుంట ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు వెబ్ ఆప్షన్లు ఇవ్వాలని విద్యార్థులను కోరారు. బీఎస్ బీజెడ్సీ, బీజెడ్సీఎస్, క్రాప్ ప్రొడక్షన్, డైరీ సైన్స్, ఎంపీసీఎస్, బీపీహెచ్ఈపీ, కంప్యూటర్ సైన్స్, ఆఫీస్ మేనేజ్మెంట్, బీకాం వంటి కోర్సుల్లో సీట్లు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. కళాశాలలో అడ్మీషన్లపై ఏదైనా సందేహాలు ఉంటే కళాశాల దోస్త్ కో- ఆర్డినేటర్ ఎల్. రవీందర్ సెల్ ఫోన్ నంబర్ లో 94911 14511, 9849689956 సంప్రదించాలని సూచించారు.

## రెవెన్యూ భూ భారతి సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి



**–తహశీల్దార్ వెంకట్ రెడ్డి...**

**జమ్మికుంట, జూన్ 02( మన వార్త ప్రతినిధి):**
రెవెన్యూ భూ భారతి సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని తాసిల్దార్ కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రంలో రెవెన్యూ భారతి చట్టంలో భాగంగా జిల్లా కలెక్టర్ సూచనల మేరకు ఈనెల మూడవ తేదీ నుండి 20వ తేదీ వరకు జమ్మికుంట మండల పరిధిలోని వివిధ గ్రామాలలో భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తాసిల్దార్ వెంకటరెడ్డి రైతులకు సూచించారు. రెవెన్యూ సదస్సు నిర్వహించే గ్రామాలలో ముందు రోజు దరఖాస్తు పత్రాలను పంపిణీ చేయడం జరుగుతుందని, ముందురోజే దరఖాస్తులను తీసుకొని అందులో పూర్తి వివరాలు పొందుపర్చాలని, భూమికి సంబంధించిన ధ్రువపత్రాలను జతపరచి సదస్సు నిర్వహించే రోజు సంబంధిత రెవెన్యూ అధికారులకు అందించాలని కోరారు. వాటికి సంబంధించిన ఏమైనా సందేహాలు వుంటే తహసిల్దార్ కార్యాలయ సిబ్బందిని అడిగి సందేహాలను నివృత్తి చేసుకోవాలని కోరారు. ఈ నెల 03వ తేదిన విలాసాగర్, 4, 5 తేదీలలో తనుగుల, 6న ధర్మారం, 9,10 తేదీలలో వావిలాల, 11, 12 తేదీలలో బిజిగిరి షరీఫ్, 13న సైదాబాద్ 16 ,17 తేదీలలో కోరపల్లి, 18న మడిపల్లి 19, 20 తేదీలలో జమ్మికుంట, ఆయా గ్రామాలలోని రైతు వేదికలలో భూభారతి సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## రాజన్న ఆలయ విస్తరణ పై త్వరలో పవర్ పాయింట్ ప్రదర్శన



**–రూ.76 కోట్ల పనులకు త్వరలో టెండర్లు...**
**–అత్యాధునిక వసతులతో 50 ఎకరాల్లో నూతన గోశాల...**

**వేములవాడ , జూన్ 02 (మన వార్త ప్రతినిధి నందు రావు)**
వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ విస్తరణ పనుల పై త్వరలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వేములవాడ పట్టణ వాసులు, భక్తులు, ప్రజలందరికీ అవగాహన కల్పించనున్నట్లు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. వేములవాడ రాజన్న ఆలయ విస్తరణ, భీమేశ్వరాలయంలో ఏర్పాట్లపై ఆలయ గెస్ట్ హౌస్ లో సోమవారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, దేవాదాయ శాఖ కమిషనర్ వెంకట్రావు, వీటీడీఏ వైస్ చైర్మన్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం ప్రభుత్వ విప్ మాట్లాడారు. రాజన్న ఆలయ విస్తరణపై భక్తులు, వేములవాడ వాసులు, ప్రముఖులు, పండితులు అందరికీ త్వరలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించనున్నట్లు విప్ తెలిపారు. రూ. 76 కోట్లతో ఆలయ విస్తరణ పనులకు త్వరలో టెండర్లు పిలువనున్నట్లు వివరించారు. రాజన్న ఆలయాన్ని మూసివేయమని స్పష్టం చేశారు. దీనిపై ఎలాంటి అసత్య ప్రచారాలు చేయవద్దని సూచించారు. స్వామి వారికి నిత్య పూజలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. ఆలయంలో పనులు చేపట్టనున్న దృష్యా భక్తులకు భీమేశ్వరాలయంలో దర్శనానికి ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. భీమేశ్వరాలయంలో నిత్య కల్యాణం షెడ్లు, భక్తుల దర్శనం క్యూలైన్లు, కోడెమొక్కుల క్యూ లైన్లు, ఆలయ ఆవరణలో షెడ్లు తదితరుల మౌలిక వసతులు వంటి మొత్తం 8 పలు అభివృద్ధి పనులకు త్వరలో టెండర్లు పిలువనున్నట్లు వెల్లడించారు. విశాలమైన స్థలం, ఆధునిక సౌకర్యాలతో గోశాలలు నిర్మించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించగా, స్థానికంగా స్థలం గుర్తించాలని చర్చించారు. రాజన్న ఆలయ సమీపంలో కిలోమీటర్ పరిధిలో పెద్ద పెద్ద భవనాలు నిర్మించవద్దని గతంలో జారీ చేసిన జీవో ను 100 మీటర్లకు కుదించాలని చర్చించి సదరు జి ఓ సవరణ ప్రతిపాదనలు తయారు చేసి ప్రభుత్వానికి సమర్పించాలని పేర్కొన్నారు. కోడెల పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి, రాజన్న ఆలయానికి సంబంధించిన గోశాల లోని కోడెల సంరక్షణ పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని దేవాదాయ శాఖ కమిషనర్ అధికారులను ఆదేశించారు ఈ సందర్భంగా గోశాల ఆవరణ కోడెలను కలెక్టర్ తో కలిసి పరిశీలించి అధికారులకు పలు సూచనలు సలహాలు అందజేశారు. కోడలకు పచ్చి గడ్డి ఇవ్వాలని నాణ్యమైన దాన పెట్టాలని క్రమం తప్పకుండా వైద్య శిబిరాలు నిర్వహించి కావాల్సిన మందులు అందజేయాలని ఆదేశించారు. సమావేశంలో స్థపతి వల్లి నాయగన్, ఈఓ వినోద్, ఈఈ రాజేశ్, డీఈ రఘునందన్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ అభివృద్ధికి ప్రతిఒక్కరు పాటుపడాలి..




**–పురపాలక సంఘం అధ్వర్యంలో భారి ర్యాలి..**

**జమ్మికుంట, జూన్ 02( మన వార్త ప్రతినిధి):**
తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా జమ్మికుంట మునిసిపాలిటి పరిధిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పురపాలక సంఘంలోని మెప్మా, పరిశుద్య కార్మికులతో మున్సిపల్ కమిషనర్ సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని పుర విధుల గుండా ర్యాలి నిర్వహించారు. ముందుగా అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ స్థానిక అమరవీరుల స్థూపం వద్ద ఘన నివాళులు అర్పించారు. అదేవిధంగా మహాత్మా గాంధీ, అంబేద్కర్ విగ్రహాలకు, గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పాత మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో మున్సిపల్ కమీషనర్ మహమ్మద్ ఆయాజ్ మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలోని 151 మునిసిపాలిటి పరిధిలో తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా పట్టణంలో ఒక మార్పు.. అభివృద్ధి వైపు మలుపు అనే నినాదంతో పట్టణంలోని ప్రతి పౌరుడు, మెప్మా మహిళల సహకారంతో అభివృద్ధి వైపు ముందడుగు వేస్తుందని, అభివృద్ధికి పట్టణ ప్రజలు, ప్రజాప్రతినిధులు ముందుకు రావాలని కమీషనర్ మహమ్మద్ అయాజ్ పిలుపునిచ్చారు. 100 రోజుల ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు స్వచ్ఛందంగా పాల్గొని విజయవంతం చేయాలన్నారు. అనంతరం పారిశుధ్య కార్మికులకు అప్రోన్స్ కమీషనర్ మహమ్మద్ ఆయాజ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ అధికారులు ఏఈ నరేష్, వికాస్, టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీధర్, దీపిక, ఆర్ ఐ భాస్కర్, సీనియర్ అస్సిస్టెంట్ వాణి, సానిటరీ ఇన్స్ పెక్టర్ మహేష్, సదానందం, మునిసిపల్, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శోభయాత్ర నిర్వహించిన పురపాలక సంఘం




**జహీరాబాద్, జూన్ 2 (మన వార్త):** జహీరాబాద్ పురపాలక సంఘం అధికారులు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా కార్యాలయ ఆవరణలో తెలంగాణ తల్లి ఊహా చిత్ర పటాన్ని ఏర్పాటు చేసి జాతీయ జండాను ఎగురవేశారు. అనంతరం 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక బ్యానర్ తో పురపాలక సంఘం కార్యాలయం నుండి డాక్టర్ అంబేద్కర్ విగ్రహం వరకు శోభాయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్, శానిటరీ ఇన్స్పెక్టర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్, కాలుష్య నివారణ, పర్యావరణ ఇంజనీర్, వార్డు అధికారులు, మహిళ సంఘాల సభ్యులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.


## రాష్ట్ర ప్రజలకు రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు



**–మార్కెట్ కమిటీ చైర్మన్ కూడ్మేత విశ్వనాథ్ రావు..**

**జైనూర్ జూన్ 2 ( మాన వార్త )** ప్రతినిధి –కాంగ్రెస్ పార్టీ జైనూర్ మండల అధ్యక్షులు అబ్దుల్ ముఖిద్ , తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా చైర్మన్ విశ్వనాథ్ రావు మాట్లాడుతూ ప్రజా పాలన ప్రభుత్వం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ దేశానికి దిక్సూచిగా మారుతుందని అభివృద్ధి , సంక్షేమం రెండు జోడెద్దుల పరిగెడుతుందని కొనియాడారు. తెలంగాణ ఉ ద్యమకారుల ఆకాంక్షలకు అనుగుణంగా నీళ్లు, నిధులు, నియామకాల ఆకాంక్షలను నెరవేరుస్తూ ప్రజా ప్రభుత్వం ముందుకు పోతుందని నిరుద్యోగులకు పెద్ద పీఠ వేస్తూ ప్రభుత్వ ఏర్పడినప్పటి నుండి ఇప్పటి వరకూ 65 వేల కి పైగా ఉద్యోగాలు భర్తీ చేసి నిరుద్యోగ యువతకు ఆకాంక్షలకు అనుగుణంగా వారి ఆశయాలను నెరవేరుస్తుందని తెలిపారు. తమ ప్రభుత్వం మహిళా సాధికారత దిశగా అడుగులు వేస్తూ ,విద్యా,వైద్యం , పారిశ్రామిక రంగం,సంక్షేమం, అభివృద్ధి అన్ని రంగాల్లో తెలంగాణ అమరవీరుల ఆశయాలను నెరవేరుస్తూ తల్లి సోనియా గాంధీ ఇచ్చిన ప్రత్యేక రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి దిశగా ప్రజ ప్రభుత్వం అడుగులు వేస్తుందని మార్కెట్ చైర్మన్ కూడ్మేత విశ్వనాథ్ రావు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జైనూర్ మండల ఉపాధ్యక్షులు పెందోర్ ప్రకాష్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుద్దాల శ్రీనివాస్ , మాజీ వైస్ ఎంపీపీ మెస్రం అంబాజీరావు , కొట్నాక దౌలత్ , షైక్ వాసిమ్ , యూత్ కాంగ్రెస్ నాయకులు సుద్దాల ఆనంద్ , యూత్ కాంగ్రెస్ జైనూర్ మండల ఉపాధ్యక్షులు కోవ సిద్దేశ్వర్ , టౌన్ అధ్యక్షుడు షేక్ ఇస్లాం, బాబు పఠాన్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నా




**జూన్02బీ హన్మకొండ జిల్లా, పరకాల పట్టణం (మన వార్త ప్రతినిధి రమేష్)** పరకాల లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా పరకాల వ్యవసాయ మార్కెట్ లో ప్రభుత్వ నిర్వహించిన ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమంలో భాగంగా స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొని ఇందిరమ్మ మంజూరు పత్రాలు పంపిణీ చేసిన టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు దొమ్మటి సాంబయ్య కార్యక్రమంలో వరంగల్ ఎంపీ కడియం కావ్య, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య,ఎమ్మార్వోలు ఎంపీడీవోలు, ప్రభుత్వ అధికారులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మండల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నేటి నుండి గ్రామాలలో రెవెన్యూ సదస్సులు



**చేగుంట జూన్ 2 (మన వార్త ప్రతిని నరేందర్)** చేగుంట మండలంలోని 20 రెవెన్యూ గ్రామాలు 25 గ్రామపంచాయతీలలో రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని స్థానిక తహసిల్దార్ శ్రీకాంత్ తెలిపారు, నేటి నుండి మొదలుకొని 20వ తేదీ వరకు గ్రామాలలో రెవెన్యూ సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు, గ్రామాల్లో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులో భూమికి సంబంధించిన సమస్యలు ఉన్న రైతులు సంబంధిత పత్రాలతో రెవెన్యూ అధికారులకు దరఖాస్తులు చేసుకోవాలని, అట్టి దరఖాస్తును పరిశీలించి నిబంధనల మేరకు సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు, గ్రామాల్లో జరిగే రెవెన్యూ సదస్సుకు గ్రామస్థాయి అధికారులు తప్పకుండా హాజరుకావాలని ఆయన సూచించారు.

## మార్కెట్లకు కార్మికులే పునాది



**జమ్మికుంట, జూన్ 02( మన వార్త ప్రతినిధి):**
మార్కెట్ల అభివృద్ధి విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనేక కీలక నిర్ణయాలను త్వరలో తీసుకొస్తున్నామని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.సోమవారం జమ్మికుంట పట్టణంలో గల వ్యవసాయ మార్కెట్ లో కార్మికులకు ఏకరూప దుస్తుల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ కార్మికులే మార్కెట్లకు పునాది అని వారి సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని అన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.మూడేళ్ల పాటు ఎదురుచూసిన పాలకవర్గం కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసుకున్నామని,ప్రభుత్వానికి రైతులకు వారధిగా ఉంటూ వారి సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా కృషి చేయాలని తెలిపారు.దడ్వాయి,హమాలి వారి విజ్ఞప్తి మేరకు మార్కెట్ లో నెలకొన్న సమస్యల పరిష్కారాలకు,వారు అడిగిన వాటికి,అభివృద్ధి పనులకు నా వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.రాష్ట్రంలో కుస్తీ,దేశంలో దోస్తీ అన్నట్టు బీఆర్ఎస్,బీజేపీ పార్టీలు వ్యవహరిస్తున్నాయని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.సాక్ష్యాత్తు కేసీఆర్ కూతురు కవిత చెప్పిన మాటలు బీజేపీ నాయకులు దాన్ని ఆమోదించడం చూస్తే వారి దోస్తీ ఏ విధంగా ఉందో ప్రజలకు ఇప్పుడు అర్థం అవుతుందని అన్నారు.గతంలో ఎన్నికల సమయంలో ఈ విషయంపై అనేక సార్లు తాను మాట్లాడానని ఇప్పుడది రుజువైందని అన్నారు.ఈ కార్యక్రమంలో జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్,వైస్ చైర్మన్,డైరెక్టర్లు,సెక్రెటరీ,హమాలీ దడ్వాయి సంఘం అధ్యక్షులు,కాటన్ మిల్ అసోసియేషన్,మాజీ అధ్యక్షులు,జమ్మికుంట పట్టణ,మండల నాయకులు,కాంగ్రెస్ సీనియర్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## రాజన్న ఆలయం కి విచ్చేసిన దేవాదాయ ధర్మదాయ కమీషనర్ ఎస్. వెంకట్రావు ని కలిసిన ఆలయ ఉద్యోగుల యూనియన్ సభ్యులు



**వేములవాడ , జూన్ 02 (మన వార్త ప్రతినిధి నందు రావు)** రాజరాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి మరియు గోశాల కు సంబంధించిన పలు అంశాల విషయం లో వేములవాడ కు విచ్చేసిన దేవాదాయ ధర్మాదాయ శాఖ కమీషనర్ ఎస్. వెంకటరావు ని రాజన్న ఆలయ ఉద్యోగుల యూనియన్ అధ్యక్షులు కూరగాయల శ్రీనివాస్ మరియు ప్రధాన కార్యదర్శి పి. వంశీ మోహన్ ఆధ్వర్యం లో ఉద్యోగుల యూనియన్ సభ్యులు శాలువా తో సత్కరించి యూనియన్ తరపున ప్రస్తుతం ఆలయంలో ఉన్న స్థితి గతులు, పని భారం దృష్ట్యా తీసుకోవాల్సిన పలు అంశాల పై సమగ్ర నివేదిక తయారు చేసి వినతి పత్రం అందజేశారు.

## ఇళ్ళందకుంటలో తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకలు



**జమ్మికుంట/ ఇళ్ళందకుంట, జూన్ 02( మన వార్త ప్రతినిధి):** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని పీ సిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, డీసీసీ అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణ మరియు హుజురాబాద్ నియోజకవర్గం ఒడితల ప్రణవ్ బాబు ఆదేశాల మేరకు ఇల్లందకుంట మండల కేంద్రంలో ఇల్లందకుంట మండల అధ్యక్షులు పెద్ది కుమార్ ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. పార్టి శ్రేణులతో కలసి మువ్వన్నెల జెండా ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు.ఈ సందర్భంగా పెద్ది కుమార్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఎన్నో ఏళ్ల కల ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని శ్రీమతి సోనియా గాంధీ నేతృత్వంలో నిర్ణయం తీసుకొని ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. దేశానికి స్వాతంత్రం తెచ్చింది కాంగ్రెస్ పార్టీయేనని అలాగే తెలంగాణకు స్వాతంత్రం ఇచ్చింది కూడా కాంగ్రెస్ పార్టీ అని అన్నారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన 10 సంవత్సరాలకు అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం అభివృద్ధి దిశగా కీలక నిర్ణయాలు తీసుకుంటుందని అన్నారు.ఏక కాలంలో రుణ మాఫీ, రైతు భరోసా, ఉచిత విద్యుత్, ఉచిత బస్సు ప్రయాణం, సన్న బియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, 500 లకే వంట గ్యాస్ వంటి అనేక పథకాలను ప్రవేశపెట్టి ప్రజల సంక్షేమం కోసమే పని చేస్తున్న ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యూ ఐ నాయకులు,గ్రామ శాఖల అధ్యక్షులు, మహిళా విభాగం నాయకురాళ్ళు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేదల మెరుగైన వైద్యం,పరికరాల మరమ్మత్తు అత్యాధునిక వైద్య సౌకర్యాలు

### అందుబాటులోకి తీసుకురావడంపై దిశా,నిర్దేశం చేసిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**వరంగల్ జూన్ 02(మనవార్త ప్రతినిధి):** ప్రధానమంత్రి స్వస్థ్య యోజన సురక్ష యోజన పి ఎం ఎస్ ఎస్ వై సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో హీటింగ్ వెంటిలేషన్ ఎయిర్ కండిషన్ హెచ్ వ్యాక్ సిస్టం మరమ్మతులు చేసి తక్షణమే ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని రాష్ట్ర రెవెన్యూ హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. వరంగల్ లోని కుష్మహల్ లో సోమవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న అనంతరం మంత్రి శ్రీనివాస్ రెడ్డి ఖుష్మహల్ లోని ప్రాంగణంలో ఎమ్మెల్సీలు బస్వరాజు సారయ్య, శ్రీపాల్ రెడ్డి, ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాశ్ రెడ్డి, కె ఆర్ నాగరాజు, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదలతో కలిసి ఎంజీఎం, కాకతీయ మెడికల్ కళాశాలలోని పి ఎం ఎస్ ఎస్ వై సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రుల నిర్వహణ, వైద్య సేవలు, రిక్రూట్మెంట్ తదితర అంశాలపై సమీక్షించి సమర్థవంతంగా నిర్వహించుటకు దిశా నిర్దేశం చేశారు.ఈ సమావేశంలో ఎంజిఎం పిఎంఎస్ఎస్వై ఆసుపత్రుల సూపరింటెండెంట్ లు డాక్టర్ కిషోర్ డాక్టర్ రామ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



**–తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకలలో జాతీయ జెండాను ఎగురవేసిన మంత్రి కొండ సురేఖ..**

**హనుమకొండ జూన్ 02(మన వార్త ప్రతినిధి):** హనుమకొండ పోలీస్ కమీషనరేట్ కార్యాలయం ఆవరణలోని పరేడ్ గ్రౌండ్స్ లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర పర్యావరణ, అటవీ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ప్రత్యేక వాహనం లో మంత్రి కొండా సురేఖ, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ పోలీస్ పరేడ్ ను పర్యవేక్షించారు. వివిధ పోలీస్ విభాగాలు పరేడ్ లో పాల్గొన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, జిల్లా సమగ్ర ప్రగతి ని వివరిస్తూ రాష్ట్ర మంత్రి కొండా సురేఖ సందేశం ఇచ్చారు. రాష్ట్ర సాధనలో అమరులైన వారి కుటుంబ సభ్యులను ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ సన్మానించారు. తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ, వైద్య ఆరోగ్య, వ్యవసాయ,ఆర్టీసీ, జిల్లా గ్రామీణ అభివృద్ధి, పౌరసరఫరాలు, మత్స్య, తదితర శాఖలు ప్రభుత్వ పథకాలను తెలియజేస్తూ తయారు చేసిన శకటాలు ఆకట్టుకున్నాయి. ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను తెలియజేస్తూ ఆకట్టుకునేలా రూపొందించిన ఆయా శకటాల సంబంధిత శాఖల అధికారులకు మంత్రి కొండా సురేఖ అభినందనలు తెలియజేశారు. పలు గీతాలకు విద్యార్థులు చేసిన నృత్యాలు అలరించాయి. పలువురు పోలీస్ అధికారులకు మంత్రి కొండా సురేఖ చేతుల మీదుగా సేవా పతాకాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య, మేయర్ గుండు సుధారాణి, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, ఇతర జిల్లా అధికారులతో పాటు ప్రజలు పాల్గొన్నారు.పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ లో నిర్వహించిన రాష్ట్ర అవతరణ వేడుకలకు ముందుగా అదాలత్ జంక్షన్ లోని అమరవీరుల స్థూపం వద్ద అమరవీరులకు రాష్ట్ర మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, మేయర్ గుండు సుధారాణి, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, తదితరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అమరవీరులకు నివాళులు అర్పించిన అనంతరం పోలీస్ పరేడ్ గ్రౌండ్ కు బయలుదేరారు.

# విద్యార్థులకు సమ్మర్ క్యాంపులు ప్రోద్భలాన్ని ఇస్తాయి




**-రమేష్ ఎక్సైజ్ ఎస్ఐ..**

**జహీరాబాద్, జూన్ 2 (మన వార్త):** సమ్మర్ క్యాంపులు విద్యార్థులకు కొత్త, కొత్త విషయాలపై ప్రోద్భాలన్ని ఇస్తూ, మరింత ఉత్సాహాన్ని నింపుతాయని జహీరాబాద్ ఎక్సైజ్ ఎస్ఐ రమేష్ అన్నారు. జహీరాబాద్ రితిన్స్ అకాడమీ కోచింగ్ సెంటర్ మరియు స్టడీ హాల్ లో ప్రిషా సమ్మర్ క్యాంప్ ఏప్రిల్ 25 నుండి జూన్ 2 వ తేది వరకు అట్టహాసంగా నిర్వహించారు. క్యాంపులో యోగ, కరాటే, డ్యాన్స్, స్పోకెన్ ఇంగ్లీష్, వేదిక్ మ్యాథ్స్, హ్యాండ్ రైటింగ్, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్, స్విమ్మింగ్, ఇండోర్ గేమ్స్, ఆల్ సబ్జెక్ట్స్ బేసిక్ ఫౌండేషన్, యాక్టివిటీస్ నేర్పించామని డైరక్టర్ ప్రకాష్ తెలిపారు. సమ్మర్ క్యాంప్ ముగింపు సందర్భంగా ముఖ్య అతిథిగా ఎక్సైజ్ ఎస్సై రమేష్ పాల్గొని విద్యార్థులకు విద్య పట్లా పలు సూచనలు చేశారు. క్యాంపులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ధ్రువపత్రాలు, బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కరుణ్ కరాటే మాస్టర్, సంతోష్ డ్యాన్స్ మాస్టర్, ఉపాధ్యాయులు పండరి, రాజేష్, సి పల్లవి, శృతి, సొలొమోన్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**చేగుంట జూన్3 (మన వార్తా ప్రతినిధి నరేందర్)**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా చేగుంట మండల కేంద్రంలోని గాంధీ చవరస్త వద్ద బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఎగరవేశారు, పటాకులు కాలుస్తూ ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుంటూ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షుడు శ్రీనివాస్, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు యాదగిరి లు మాట్లాడుతూ ఎంతోమంది అమరవీరుల త్యాగఫలము, 14 సంవత్సరాల సుదీర్ఘ పోరాటమే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అని, వచ్చిన తెలంగాణను కెసిఆర్ 10 సంవత్సరాల పాలనలో ఎన్నో రకాలుగా అభివృద్ధి చేయడం జరిగిందని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా రైతు బీమా రైతు బంధు వంటి పథకాలు తీసుకువచ్చి ఎంతో మేలు చేసిన ఘనత కేసిఆర్ ది అని వారన్నారు, ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు హామీలలో ఇంకా అమలుపరచలేదని,రాష్ట్రాన్ని అభివృద్ధి పరచడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, వారన్నారు ఈ కార్యక్రమంలో చేగుంట పట్టణ టిఆర్ఎస్ అధ్యక్షులు యాదగిరి, దశరథ, నరేష్, గోపి, ఎల్లం, షాదుల్లా, నర్సింలు, మురాడి లక్ష్మణ్, స్వామి, తదితరులు పాల్గొన్నారు

## ఆలేరులో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్



**-ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య...**

**యాదాద్రి భువనగిరి జిల్లా జూన్ / 02 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలేరు పట్టణంలోనీ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో , ఆలేరు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో , ఆలేరు మార్కట్ కమిటీ కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావం దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సంధర్భంగా పద్మ శ్రీ అవార్డు అందుకున్నా ఆసు యంత్రం మల్లేష్ కి గద్దర్ అవార్డు వచ్చిన సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అవార్డు గ్రహీతను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తెలంగాణ వాదులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

*తెలంగాణ ప్రజలందరికీ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు*

# మారబోయిన రవి యాదవ్



**శేరిలింగంపల్లి, జూన్ 02 (వాన వార్త ప్రతినిధి)**

శేరిలింగంపల్లి నియోజకవర్గం మసీద్ బండ లో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం లో మారబోయిన రవి యాదవ్ జాతీయ జెండా ను ఎగిరేసిన అనంతరం మసీద్ బండ చౌరస్తా లో బిఆర్ఎస్ కుటుంబ సభ్యులతో కలిసి పార్టీ జెండా ను ఎగిరేసిన మారబోయిన రవి యాదవ్. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ కోసం పోరాడిన అమరవీరులను గుర్తుకు చేసుకుంటూ వాళ్ల బలిదానం వృధా కాలేదని ప్రతి ఒక్క పోరాట వీరుడి రక్తంతోనే తెచ్చుకున్న తెలంగాణ 4 కోట్ల ప్రజల ఆకాంక్షలకు, వేలాది మంది ఆత్మ బలిదానాలతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం అని అన్ని రంగాల్లో ముందడుగు వేయాలని, అభివృద్ధి పథంలో దూసుకెళ్ళాలని ఆకాంక్షిస్తూ, తెలంగా రాష్ట్ర సాధనలో ప్రాణ త్యాగం చేసిన అమరులకు ఘన నివాళులు అర్పిస్తూన్నాము. ఈ కార్యక్రమం లో సీనియర్ నాయకులు, మహిళలు, యువత,కార్యకర్తలు తదితరులుహాపాల్గొన్నారు.

*తెలంగాణ ప్రజలు చిరకలవాంఛ నెరవేరిన రోజు,రాష్ట్ర సిద్ధికై తమ ప్రాణాలను తృణప్రాయంగా*

# అంకితమిచ్చిన అమరవీరులను స్మరిస్తూ



**-తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు...**

**హసన్ పర్తి జూన్ 02(మనవార్త ప్రతినిధి):** తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా వర్ధన్నపేట నియోజకవర్గ ఇంచార్జ్ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు హసన్ పర్తి మండలం బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు బండి రజినికుమార్ ఆదేశాల మేరకు సుదన్ పల్లి గ్రామంలో ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు నిర్వహించారు అనంతరం జాతీయ జెండాను గ్రామ పార్టీ అధ్యక్షులు ఆకారపు శంకర్ మరియు పేసరు శరత్ రెడ్డి బి.ఆర్.ఎస్ పార్టీ జెండాను బి.ఆర్.ఎస్ పార్టీ యూత్ నాయకులు కోడెపాక శ్రీకాంత్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ బి ఆర్ ఎస్ సభ్యులు సీనియర్ నాయకులు ఆకారపు రాజమౌళి,అల్ల బాలయ్య బి.ఆర్.ఎస్ గ్రామ యూత్ అధ్యక్షులు అల్ల సురేష్ ,మూల రవి,సతీష్, శ్రీకాంత్ ,శ్రీరామ్, సూరయ్య,బాలు,జాషు మరియు స్థానికులు పాల్గొన్నారు.

## కోర్టు అవరణలో ఘనంగా తెలంగాణ అవతరణ దినోత్సవ వేడుకలు



**-జాతీయ జెండాను ఆవిష్కరించిన జిల్లా న్యాయమూర్తి ఇంచార్జ్ అధ్యక్షురాలు ముక్తిదా...**

**యాదాద్రి భువనగిరి జిల్లా జూన్ / 02 / మన వార్త జిల్లా ప్రతినిధి**

జిల్లా కోర్టులో సోమవారం రోజు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి ఇంచార్జి అధ్యక్షురాలు ముక్తిదా తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించిన అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి ముక్తిదా మాట్లాడుతూ ఎంతో మంది త్యాగలతో రాష్ట్రం సిద్ధించింది. నూతన రాష్ట్రము అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తూ ముందుకు సాగాలని , తెలంగాణ రాష్ట్రం కోసం అసువులు బాసిన వారిని ఈ సందర్భంగా సంస్మరించుకోని నివాళులర్పించాలన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఇంచార్జ్ కార్యదర్శి , అదనపు సీనియర్ సివిల్ జడ్జి శ్యాంసుందర్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి స్వరాష్ట్ర ఆకాంక్ష ఉందని నాటి నుంచి వివిధ దశలలో పోరాటాలు చేసి రాష్ట్ర్యాన్ని సాధించేందుకు ఎంతో మంది పోరాటం చేశారని అన్నారు. జూనియర్ సివిల్ జడ్జి స్వాతి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో శ్రీకాంత చారి త్యాగం చిరస్మరణీయమని , నాడు రాష్ట్ర సాధన కోసం ప్రతి ఒక్కరూ ప్రత్యేక్షంగా , పరోక్షంగా బాగ స్వాముల్యయ్యారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కోసం చేసిన పోరాటంలో న్యాయ వాదులు కీలకంగా నిలిశారని అన్నారు. సీనియర్ న్యాయ వాదులు నాగారం అంజయ్య , బాబురావులు మాట్లాడుతూ తెలంగాణ తొలి , మలి దశ ఉద్యమాల ప్రారంభానికి భువనగిరికి ప్రత్యేక చరిత్ర ఉందని , నాడు ఎన్ని నిర్బందాలు ఉన్నా తెలంగాణ ఉద్యమాన్ని మొదలు పెట్టింది భువనగిరి బార్ అసోసియేషన్ నుంచే నని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చొల్లేపల్లి కుమార్ , పీపీ దామోదర్ రెడ్డి , చీఫ్ లీగల్ ఎయిడ్ డిపెన్స్ కౌన్సిల్ జైపాల్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




**-జాతీయ జెండాను ఆవిష్కరించిన పార్టీ అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి...**

**-హాజరైన వలు నియోజకవర్గాల మాజీ శాసనసభ్యులు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా జూన్ / 02 / మన వార్త జిల్లా ప్రతినిధి**

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సోమవారం రోజు తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పార్టీ అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి జాతీయ జెండాను ఎగురవేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ కేసీఆర్ నాయ కత్వంలో 14 సంవత్సరాలు చేసిన సుదీర్ఘ పోరాటాలను జ్ఞాపకం చేసుకున్నారు. అనేక ఇబ్బందులకు గురై సాధించిన తెలంగాణను గత 10 సంవత్సరాలలో అనేక సంక్షేమ పథకాలను చేపట్టి అభివృద్ధి పథంలో తీసుకెళ్లటం జరిగింది. కానీ మోసపూరిత మాటలతో తెలంగాణ ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చటంలో విఫలం అయిందన్నారు. ప్రజల పక్షాన పోరాటం చేయడానికి బిఆర్ఎస్ పార్టీ తోడుగా ఉంటుందని ఎటువంటి పోరాటాలకైన కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ మాజీ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి , భువనగిరి మాజీ శాసన సభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి , మాజీ శాసనసభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి , బూడిద బిక్షమయ్య గౌడ్ , మాజీ గ్రంధాలయ చైర్మన్ జడల అమరేందర్ గౌడ్ , గాదె నరేందర్ రెడ్డి , ఆకుల ప్రభాకర్ , నాయకులు బీరు మల్లయ్యశ, అతికం లక్ష్మీనారాయణ , రమేష్ , ఆంజనేయులు , సుధాకర్ గౌడ్ , జనగాం పాండు , ఏ.వి కిరణ్ కుమార్ , పెంట నర్సింహా , రచ్చ శ్రీనివాస్ రెడ్డి , సిద్దుల పద్మ , రత్నపురం పద్మ , బల్గూరి మధుసూదన్ రెడ్డి , రామ్మోహన్ రెడ్డి , ఇక్బాల్ చౌదరి , నితీష్ , సూరజ్ , సైదులు , వనజ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ లో ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ అవతరణత్సవ వేడుకలు




**యాదాద్రి భువనగిరి జిల్లా జూన్ / 02 / మన వార్త జిల్లా ప్రతినిధి**

సోమవారం రోజున యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ ఆవ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శాసనమండలి చైర్మన్ సుఖేందర్ రెడ్డి , భువనగిరి శాసనసభ్యులు కుంభ అనిల్ కుమార్ రెడ్డి , ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న , జిల్లా కలెక్టర్ హనుమంతరావు , డిసిపి అక్షాంష్ యాదవ్ లతో కలసి పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం తెలంగాణ తల్లి , మహనీయుల చిత్ర పటాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళాలు అర్పించారు. అనంతరం జాతీయ పతాకావిష్కరణ గావించారు. తదుపరి జిల్లా ప్రగతి నివేదికను ప్రసంగించారు. ఈ సందర్భంగా చైర్మన్ తెలంగాణ రాష్ట్ర శాసన పరిషత్తు గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుత తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జరుగుచున్న వేడుకలకు విచ్చేసిన జిల్లా ప్రజలకు , ప్రజా ప్రతినిధులకు , జిల్లా న్యాయ మూర్తులకు , స్వాతంత్ర్య సమరయోధులకు , అధికారులకు , అనధికారులకు , పాత్రికేయులకు , విద్యార్థినీ , విద్యార్థులకు మరియు జిల్లా ప్రజలందరికి నా హృదయ పూర్వక శుభాకాంక్షలు. దశాబ్దాల కల తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం. ఆరు దశాబ్దాల పోరాటం , అమరవీరుల త్యాగాల ఫలంగా 2014 జూన్ 2న 29వ రాష్ట్రంగా తెలంగాణ ఏర్పడింది. ఈ రోజున రాష్ట్ర వ్యాప్తంగానే కాదు , ప్రపంచం నలుమూలలో ఉన్న తెలంగాణ ప్రజలు రాష్ట్ర అవతరణ వేడుకలను ఘనంగా జరుపు కుంటున్నారు. ఈ సందర్భంగా వారందరికీ రాష్ట్ర అవతరణ శుభాకాంక్షలను తెలియ జేస్తున్నాను. తెలంగాణ రాష్ట్రాన్ని భారత దేశంలోనూ , ప్రపంచ స్థాయిలో అగ్రస్థానంలో నిలిపేందుకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రైజింగ్ -2047 విజన్ తో ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోంది. తెలంగాణ రాష్ట్రాభివృద్ధికి ఆర్థిక , సామాజిక , పరిపాలన రంగాల్లో ఆదర్శ వంతమైన లక్ష్యాలతో తెలంగాణ రైజింగ్ -2047 విజన్ డాక్యుమెంట్ ను రూపొందించినట్టు ముఖ్య మంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఇటీవల జరిగిన నీతి అయోగ్ సమావేశంలో వెల్లడించారు.

## శాలపల్లిలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు...



**హుజురాబాద్, జూన్ 2(మనవార్త)**
హుజురాబాద్ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఎంపీపీఎస్ శాలపల్లిలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పీ.శారద ఎన్రోల్మెంట్డ్రైవ్ లో భాగంగా అడ్మిషన్స్ ఇవ్వండి అని సూచించారు. స్థానిక నాయకులు మాట్లాడుతూ ఈరోజు తెలంగాణ రాష్ట్ర వ్యాప్త ప్రజల కల నెరవేరిన రోజు అని గుర్తు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా పండుగ వాతావరణం నెలకొంది అన్నారు. మాజీ ఉపసర్పంచ్ విద్యాసాగర్ రెడ్డి మాట్లాడుతూ నేను కూడా నా పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చదివించాను, మీరు కూడా మీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చదివించండని అన్నారు. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం చాలా మార్పులు చేర్పులు పాఠశాలలో జరిగాయి అన్నారు. పిల్లలు క్రమశిక్షణతో కూడిన విద్యను అందిస్తున్నారు. పాఠశాల ఆవరణ అంతా ఆహ్లాదకరంగ, ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు అని కొనియాడారు. అదేవిధంగా ప్రైవేట్ స్కూల్ కు పంపే పేరెంట్స్ నుండి అడ్మిషన్స్ తీస్కోవడం జరిగినది అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, విద్యార్థులు, గ్రామస్తులు, తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయడం హర్షనీయం అన్నారు. అనంతరం స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇందులో భాగంగా అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ శ్రీమతి ఎం.శ్రీలత శ్రీనివాస్ రెడ్డి,మాజీ సర్పంచ్ శారద ప్రవీణ్, మాజీ ఎంపీటీసీ లలితా జయరాజు, మాజీ ఉపసర్పంచ్ విద్యాసాగర్ రెడ్డి, పద్మశాలి సంఘం అధ్యక్షులు వేముల రమేష్, స్థానిక ప్రజలు, నాయకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## శిల్పారామం ను ప్రారంభించిన ఎంపీ ఎమ్మెల్యేలు...



**సందర్శకులు శిల్పారామం కు విచ్చేసి చేనేత హస్త కళాకారులను ప్రోత్సహించాలన్నారు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా జూన్ / 02 / మన వార్త జిల్లా ప్రతినిధి**
సోమవారం రోజున యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం వడాయిగూడెం రాయగిరి చెరువు కట్ట యాదగిరిగుట్ట లోని మినీ శిల్పారామంను భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి , ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య , భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి , జిల్లా కలెక్టర్ హనుమంతరావు , శిల్పారామం స్పెషల్ ఆఫీసర్ కిషన్ రావులు కలసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పచ్చదనంగా శిల్పారామం ను చూసి ముఖ్య అతిథులు సంతోషం వ్యక్తం చేశారు. చేనేత హస్త కళాకారులకి యాదగిరిగుట్టలో ఒక వేదిక దొరకడం చాలా ఆనందంగా ఉందని కొనియాడారు. గుట్టకు వచ్చే సందర్శకులు శిల్పారామం ను కూడా విచ్చేసి చేనేత హస్త కళాకారులను ప్రోత్సహించ వలసిందిగా వారు కోరారు. అనంతరం బోటింగ్ ను తిలకించి బోట్ లో ప్రయాణించారు. పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి , ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఆయిలయ్య , భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి , జిల్లా కలెక్టర్ హనుమంతరావు , శిల్పారామం స్పెషల్ ఆఫీసర్ కిషన్ రావులు కలసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పచ్చదనంగా శిల్పారామం ను చూసి ముఖ్య అతిథులు సంతోషం వ్యక్తం చేశారు. చేనేత హస్త కళాకారులకి యాదగిరిగుట్టలో ఒక వేదిక దొరకడం చాలా ఆనందంగా ఉందని కొనియాడారు. గుట్టకు వచ్చే సందర్శకులు శిల్పారామం ను కూడా విచ్చేసి చేనేత హస్త కళాకారులను ప్రోత్సహించ వలసిందిగా వారు కోరారు. అనంతరం బోటింగ్ ను తిలకించి బోట్ లో ప్రయాణించారు.

## ఉర్సు ఉత్తవాలకు అన్ని ఏర్పాటు చేయాలి..



**-లి ఏసిపి మాధవి...**

**జమ్మికుంట, జూన్ 02( మన వార్త ప్రతినిధి):**
ఉర్సు ఉత్తవాలకు అన్ని ఏర్పాటు చేయాలని ఏసిపి మాధవి సూచించారు. ఈ నెల 07న బిజిగిరి షరీఫ్ లో జరగబోయే ఉర్సు ఉత్సవాలలో భాగంగా సోమవారం హుజూరాబాద్ డివిజన్ ఏసిపి మాధవి సీఐ రామకృష్ణ తో కలసి సందర్శించారు. ఉర్సు ఉత్సవ సందర్బంగా ముందస్తు చర్యలు మరియు తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి దర్గా కమిటీకి సూచించారు. ఉర్సు ఉత్సవాలకు కులమతాలకు అతీతంగా వివిధ ప్రాంతాల నుంచి భక్తులు వస్తారు కావున భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఏసిపి మాధవి మరియు జమ్మికుంట పట్టణ సిఐ ఎస్ రామకృష్ణ,దర్గా కమిటీ పాల్గొన్నారు.

## అంగన్వాడి సెక్టార్ మీటింగ్ కు హాజరు...



**వేములవాడ జూన్ 02 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్)**
వేములవాడ ప్రాజెక్టు పరిధిలోని చెక్కపల్లి మరియు వేములవాడ అర్బన్ పరిధిలో సెక్టార్ పరిధిలో జరుగుతున్న అంగన్వాడీ టీచర్ల నెలవారి సమీక్షా సమావేశానికి హాజరు కావడం జరిగింది ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి పీ లక్ష్మీరాజ్యం మాట్లాడుతూ అంగన్వాడి అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమాన్ని చేపట్టాలని ప్రతి ఒక్కరికి ప్రతి ఒక్క పిల్లల్ని అంగన్వాడి పాఠశాలలో చేర్పించే విధంగా అంగన్వాడీ టీచర్లు ఆయాలు సూపర్వైజర్లు సిడిపిఓ కృషి చేయాలని సూచించారు అలాగే ప్రతి గ్రామంలో సర్వే చేయడం అలాగే బడి బయట ఉన్న బడిడు పిల్లల్ని గుర్తించడం వారిని తిరిగి పాఠశాలలో చేర్పించడం లాంటి కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు... అలాగే పిల్లలలో శారీరకపరమైన మానసికపరమైన ఎదుగుదల లోపాలు ఏవైనా ఏర్పడినప్పుడు వాటిని గుర్తించడం వాటిని సవరించడం కోసం ఎర్లీ డిటెక్షన్ సంబంధించిన ప్రశ్నలని విద్యార్థులతో పరిశీలించాలని సూచించారు. అలాగే ఈ కార్యక్రమంలో మహిళ సాధికారికత కేంద్రం కోఆర్డినేటర్ రోజా మాట్లాడుతూ బడి బయట ఉన్న పిల్లల్ని గుర్తించకపోతే వారికి చైల్డ్ మ్యారేజ్ చేసే అవకాశాలు ఉంటాయి కాబట్టి వారిని తప్పనిసరిగా గుర్తించి ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలో వారికి అడ్మిషన్లు కల్పించాలని సూచించారు. వారి వివరాలు ఒకవేళ ఉన్నట్లయితే కార్యాలయానికి పంపిస్తే ఇట్టి విషయంలో సహకరించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు నిర్మల అంజమ్మ పాల్గొన్నారు

## ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని శాసన పరిషత్ చైర్మన్ కు వినతి...



**యాదాద్రి భువనగిరి జిల్లా జూన్ / 02 / మన వార్త జిల్లా ప్రతినిధి**
ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం అమరులైన వారి కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని "తెలంగాణ అమర వీరుల కుటుంబాల కమిటీ " యాదాద్రి భువనగిరి జిల్లా కన్వీనర్ బర్రె సుదర్శన్, కో-కన్వీనర్ కొడారి వెంకటేష్ లు కోరారు. సోమవారం రోజు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ లో జరిగిన తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర శాసన పరిషత్ చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి కి అమరవీరుల కుటుంబ సభ్యులతో కలిసి వారు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు అమరవీరుల కుటుంబాలకు ఇచ్చిన హామీలైన ప్రతి అమర వీరుల కుటుంబానికి 25 వేల రూపాయల పెన్షన్ , 250 గజాల ఇంటి స్థలాలు ఇవ్వాలని వారు కోరారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క లతో అమరవీరుల కుటుంబాల సభ్యులు కలిసి మాట్లాడే అవకాశం కల్పించాలని వారు తెలంగాణ రాష్ట్ర శాసన పరిషత్ చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ని కోరారు. రాష్ట్ర శాసన పరిషత్ చైర్మన్ గుత్తా సుఖేందర్ సానుకూలంగా స్పందించి, రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో అమరవీరుల కుటుంబాల సభ్యులు కోట్యా నాయక్ , జ్యోత్స్న , రవి , లలిత , శిరీష , స్వాతి , వాసవి , కృష్ణవేణి , తదితరులు పాల్గొన్నారు. అవతరణ దినోత్సవ ఏర్పాట్లపై అసంతృప్తి..యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై తెలంగాణ రాష్ట్ర అమరవీరుల కుటుంబాల కమిటీ జిల్లా కన్వీనర్ బర్రె సుదర్శన్ , కో- కన్వీనర్ కొడారి వెంకటేష్ లు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆవిర్భావ ఉత్సవ వేడుకల్లో తెలంగాణ సిద్ధాంతకర్త , మూడు తరాల తెలంగాణ ఉద్యమానికి దిక్సూచి కొత్తపల్లి జయశంకర్ సార్ ఫోటోను ఉత్సవాల్లో ఏర్పాటు చేయక పోవడం , ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం అసువులు బాసిన , అమర వీరుల కుటుంబాలకు చెందిన కుటుంబ సభ్యులను గౌరవించక పోవడం చాలా విచారకరమని వారన్నారు. అలాగే ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించే విద్యార్థులు ఎండలో ప్రదర్శనలు చేయడం కొంత అసంతృప్తి కలిగించిందని వారు తెలిపారు.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భవ దినోత్సవ వేడుకలు



**గంభీరావుపేట జూన్ 2 మన వార్త ప్రతిని.**
గంబీరావుపేట మం ఈరోజు తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు యండి హమీద్ ఆధ్వర్యంలో గంభీరావుపేట కేంద్రంలో గాంధీ చౌక్ వద్ద జాతీయ జెండా ఆవిష్కరణ చేసి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు,ఈ సందర్భంగా హమీద్ మాట్లాడుతూ 60 సంవత్సరాల తెలంగాణ ప్రజల ఆరాటం మన పోరాటం మరియు పన్నెండు వందల ఆత్మ బలిదానాలు చూసి చలించిపోయిన సోనియా గాంధీ ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలోను మరియు రాహుల్ గాంధీ పై రాజకీయ ఉనికి పోతుందని తెలిసినప్పటికీ ప్రజలు బాగుండాలని యువత భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని ఈ తెలంగాణ రాష్ట్రాన్ని ప్రత్యేక రాష్ట్రంగా సిద్ధించడం కోసం తల్లి సోనియా గాంధీ ఒక మహత్తరమైన నిర్ణయం తీసుకొని ఈ ప్రాంత ప్రజల జీవితాలలో వెలుగులు నింపడం కోసం ఇచ్చిన మాట ప్రకారం ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటుకై పార్లమెంటులో బిల్లు పాస్ చేసి తెలంగాణ ప్రజల కల సహకారం చేసిన తల్లి సోనియా గాంధీ కాంగ్రెస్ పార్టీ అని ఇ సందర్భంగా కొనియాడారు,తెలంగాణ ప్రజలు ఆత్మగౌరవం కాపాడిన సోనియా గాంధీ తెలంగాణ తల్లిగా ఈ ప్రాంత ప్రజలు అభివర్ణించడం చాలా సంతోషకరమని అన్నారు, కాంగ్రెస్ పార్టీకి ఈ గ్రామ ప్రజల తరఫున సోనియా గాంధీ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు, కృతజ్ఞతగా రాబోయే రోజులలో రాహుల్ గాంధీ ని ఈ దేశ ప్రధానిగా చేయాలనే దృడసంకల్పంతో ప్రతి ఒక్క కార్యకర్త పనిచేయాలని సూచించారు,బిజెపి పార్టీ దేశ ప్రజల పట్ల అభివృద్ధి పట్ల దృష్టి పెట్టకుండా కేవలం మత రాజకీయాలు చేస్తూ దేశ ప్రజలపై కులాల చిచ్చు మతాల చిచ్చు పెట్టి పబ్బం గడుపుతుందని అన్నారు,అలాంటి పార్టీకి స్వస్తి పలికి కాంగ్రెస్ పార్టీ రాహుల్ గాంధీ ని ప్రధానిగా చేసి ఈ దేశాన్ని ముందుకు నడిపే బాధ్యత మనపై ఉందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణము కొరకై భూమి పూజలో హమీద్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు సుద్రాతుల్లా హుస్సేన్, పార్టీ సోషల్ మీడియా శంకర్, జంగం రాజులు, సింగిల్ విండో డైరెక్టర్ మల్యాల రాజ్వీర్, కూడెల్లీ ప్రవీణ్, యువ నాయకులు దేశెట్టి రాజశేఖర్, శివంది వంశీ, టేకుమల్ల ప్రవీణ్, మల్లయ్య యాదవ్, ఎగదండి మహేష్, వినోద్,గోపాల్, లక్కం బాబు, నాంపల్లి, అజ్మీర్ భాస్కర్, గంద్యాడపు శంకర్,అంజయ్య, మరియు తదితరులు పాల్గొన్నారు.

## చిన్న శంకరంపేట లో ఘనంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**చిన్న శంకరం పేటజూన్ 2 (మన వార్తా ప్రతినిధి నరేందర్)**
చిన్న శంకరంపేట మండల కేంద్రంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై నారాయణ గౌడ్, తహసిల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ మన్నన్, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో దామోదర్, వ్యవసాయ శాఖ కార్యాలయం వద్ద మండల వ్యవసాయ అధికారి లక్ష్మీ ప్రవీణ్, ఐకెపి కార్యాలయం వద్ద ఏపీఎం లక్ష్మీనారాయణ, మండల విద్యా వనరుల కేంద్రం వద్ద మండల విద్యాధికారి పుష్పవేని లు జాతీయ జెండా ఎగరవేశారు, జాతీయ గీతాలాపనతో పాటు తెలంగాణ గీతాలాపన నిర్వహించారు, తెలంగాణ అమరవీరుల సూపర్ వద్ద తహసిల్దార్ మన్నన్, ఎంపీడీవో దామోదర్, మండల వ్యవసాయ అధికారి లక్ష్మీ ప్రవీణ్, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజులు అమరవీరులకు నివాళులర్పించారు, అనంతరం తహసిల్దార్ మన్నన్ మాట్లాడుతూ ఎందరో అమరవీరుల త్యాగఫలమే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అని, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని జాతీయ జెండాలు ఎగరవేయడం జరిగిందని ఆయన తెలిపారు, జూన్ 2వ తేదీన ప్రతి సంవత్సరం తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగిన నుండి ఇప్పటివరకు ఆవిర్భావ దినోత్సవ వేడుకలు జరుపుకోవడం జరుగుతుందని, ఈ సందర్భంగా ఆయన మండల ప్రజలకు ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో ఈజిఎస్ ఏపీవో రాజ్ కుమార్, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు సౌజన్య, చిన్న శంకరంపేట మాజీ సర్పంచులు శ్రీమాన్ రెడ్డి, రాజు రెడ్డి, సన్న సత్యనారాయణ, మనోజ్ కుమార్, సురేందర్ నాయక్, చిరంజీవి, తో పాటు వివిధ పార్టీల నాయకులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు,

## జమ్మికుంటలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**జమ్మికుంట, జూన్ 02( మన వార్త ప్రతినిధి):**
జమ్మికుంట మండలంలోని ఆయా గ్రామాలతో పాటు పట్టణ కేంద్రంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ పతాకాన్ని ఎగరవేసి గౌరవ వందనం చేశారు. పోలిస్ స్టేషన్లో సీఐ రామకృష్ణ,మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ అయాజ్,తాహసిల్దార్ కార్యాలయంలో తాహసిల్దార్ వెంకట్ రెడ్డి,వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో చైర్మన్ స్వప్న సదానందం, సహకార సంఘం కార్యాలయంలో చైర్మెన్ పొనగంటి సంపత్,మండల విద్య అధికారి కార్యాలయంలో ఎంఈఓ హేమలత,కాంగ్రెసు పార్టీ పట్టణ ,మండల శాఖ అధికారులతో నాయకులు,బిజెపి పట్టణ అధ్యక్షుడు కోలకాని రాజు అధ్వర్యంలో పార్టి శ్రేణులు తో పాటు ప్రభుత్వ పాఠశాలలో జాతీయ జెండాను ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల మాజీ ఎంపిటిసిలు, మాజీ సర్పంచులు, సి సి లు, సి ఆర్ పి లు, మార్కెట్ డైరెక్టర్లు, సింగిల్ విండో డైరెక్టర్లు, నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గ్యాలంట్రీ అవార్డు అందుకున్న ఎస్సై కృష్ణప్రసాద్



**వాజేడు జూన్ 2 మనవార్త**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని వాజేడు మండలం పేరూరు పోలీస్ స్టేషన్ ఎస్సై గుర్రం కృష్ణప్రసాద్ తెలంగాణ రాష్ట్ర సరిహద్దులో గోదావరి వరదలలో ప్రజలకు సేవలు అందించినందున,పోలీస్ స్టేషన్ వచ్చిన బాధితులకు న్యాయం చేయుటలో,శాంతి భద్రతలు నెలకొల్పడంలో సేవలను గుర్తించి తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లోని పరేడ్ గ్రౌండ్ లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా పోలీస్ మెడల్ పర్ గ్యాలంట్రీ అవార్డు ను వాజేడు మండలం పేరూరు పోలీస్ స్టేషన్ ఎస్సై గుర్రం కృష్ణప్రసాద్ అందుదుకున్నారు.

# కొత్తగట్టు మత్స్య గిరీంద్ర స్వామి చైర్మన్ గా కోరేం రాజిరెడ్డి



**శంకరపట్నం:జూన్02(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**

శంకరపట్నం మండలం కొత్తగట్టు మత్స్యగిరీంద్ర స్వామి దేవస్థానం చైర్మన్ గా కోరేం రాజిరెడ్డి నియామకమైనట్లు దేవదాయశాఖ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. కొత్తగట్టు గ్రామానికి చెందిన కోరేం రాజిరెడ్డి దేవస్థాన చైర్మన్ గా ధర్మకర్తలుగా, కొత్తగట్టు గ్రామానికి చెందిన రామగిరి తిరుమల,ఎడ్ల తిరుపతి,కే రత్నం,ఎన్ లక్ష్మణ్ రావు,ఏం రవీందర్,తాడిచెర్ల తిరుపతి, భనియామకం కాగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియామక పత్రాన్ని మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అందజేశారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు,మాజీ జెడ్పీటీసీ, బత్తిని శ్రీనివాస్ గౌడ్,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గోపగోని బస్వయ్య,హుజురాబాద్ మార్కెట్ వైస్ చైర్మన్ నాంపెల్లి తిరుపతి,దేవస్థాన మాజీ చైర్మన్ ఉప్పుగల్ల మల్లారెడ్డి,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆడెపు అజయ్,యువజన కాంగ్రెస్ అసెంబ్లీ ఉపాధ్యక్షుడు ఎండి షారుక్, నాయకులు చింతం రాజేశం,కీసర సంపత్,నేరెళ్ల సంతోష్,బొంతల శ్రీనివాస్,ఎండి కాజా,భూమ ప్రవీణ్,తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు



**నిజాంపేట్, జూన్ 2,(మన వార్త ప్రతినిధి రాజు)**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకొని బాచుపల్లి కౌసల్య కాలనీ ఏర్పాటు చేసిన మాజీ కార్పొరేటర్ ఆగం రాజు ముదిరాజ్ వేడుకల్లో పాల్గొన్నారు ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా 17వ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఆగం రాజు ముదిరాజ్ జాతీయ పతాకాన్ని మరియు బి ఆర్ ఎస్ పార్టీ జండాను ఆవిష్కరించారు. బాణాసంచా కాల్చి కార్యకర్తలు సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ ఆగం రాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బి.సి అధ్యక్షులు చందు , జల్లూరి రమణ ,సుబ్బారావు , లక్ష్మీనారాయణ ,సురేష్ , శేఖర్ , సాయిల్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# నేత్ర దానం మహా దానం నంగునూరి సత్యనారాయణ



**గజ్వేల్ జూన్ 02 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**

సిద్దిపేట జిల్లా జగదేవ్‌పూర్ ఆర్యవైశ్య సంఘం పెద్దలు వల్లాల ఈశ్వరయ్య ఆకాల మరణం చెందారు, వారి కుటుంబ సభ్యుల కోరిక మేరకు లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ గజ్వేల్ మరియు జగదేవ్‌పూర్ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో కీర్తిశేషులు వల్లాల ఈశ్వరయ్య నేత్రాలను సేకరించి కంటి చూపు కోల్పోయిన వారికి అందజేసే విధంగా కంటి వైద్యులు డాక్టర్.మహేష్, గజ్వేల్ కంటి ఆసుపత్రి వారికి అందజేయడం జరిగింది ఈ సందర్భంగా లయన్ నంగునూరి సత్యనారాయణ మాట్లాడుతూ నేత్ర దానం మహా దానం అని, నేత్ర దానం చేయడం సహకరించిన జగదేవ్‌పూర్ ఆర్యవైశ్య సంఘం నాయకులకు మరియు లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ గజ్వేల్ వారికి ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో లయన్ దొంతుల సత్యనారాయణ, బుద్ద చిన సత్యం, మడిపడిగ చంద్ర శేఖర్, కుకటపు కొండలు, బుద్ద నాగరాజు, అమర రాము, కూర శ్రీనివాస్, కిరణ్, రామ్ నివాస్, ఆర్యవైశ్య నాయకులు,లయన్స్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా సంతాన నాగదేవత 11వ వార్షికోత్సవం



**చేగుంట జూన్ 2 (మన వార్త ప్రతినిధి నరేందర్)**

చేగుంట మండల కేంద్రంలో గల సంతాన నాగ దేవ త 11వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు, ప్రముఖ సంఘ సేవకుడు అయిత పరంజ్యోతి పాల్గొని ప్రత్యేక పూజ నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు 100 సంవత్సరాల క్రితం చేగుంట గ్రామంలో గ్రామపంచాయతీ సమీపంలో వ్యవసాయ భూమిలో వ్యవసాయ నీటి కోసం భావిని తవ్వుతుండగా అందులో నుండి నాగదేవత విగ్రహాలు బయటకు రావడం జరిగిందని. అప్పటినుండి ఆ వంశస్థులు ఆ నాగదేవతను పూజిస్తున్నారు.గ్రామంలోని వివాహం కాని వారు, సంతానం కలగని వారు, ఈ సంతాన నాగ దేవతకు భక్తిశ్రద్ధలతో అభిషేకం చేసి పూజించినచో ఆ దేవత అనుగ్రహం పొంది వివాహం మరియు సంతాన భాగ్యం పొందు తారు.వివిధ బాధలను నుండి విముక్తి పొందుతారని అన్నారు ఈ కార్యక్రమంలో పరంజ్యోతి తో పాటు మ్యాకల రవి, మ్యాకల చక్రపాణి మ్యాకల నాగరాజు,మ్యాకల శ్రీను, రంగమ్మ గారి గోపాల్ రెడ్డి,బాసం రాజు,టైలర్ యూనియన్ ప్రెసిడెంట్ శ్రీశైలం శ్రీనివాస్, గ్రామ ప్రజలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం



**-కెసిఆర్ ఉద్యమ స్పూర్తికి నిదర్శనం...**

**ఎల్కతుర్తి జూన్ 2 ( మన వార్త ప్రతినిధి)**

ఈరోజు ఎల్కతుర్తి మండల కేంద్రంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా మరియు భారత రాష్ట్ర సమితి పార్టీ జెండా ఎగరవేసిన అనంతరం మండల అధ్యక్షులు పిట్ట ల మహేందర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజల అనేక దశాబ్దాల కల నెరవేరిన ఘనమైన దినం ఈ రోజు జూన్ 2 ఈరోజు, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని గర్వంతో, గౌరవంతో జరుపుకుంటున్నాం. ఈ విశిష్ట దినోత్సవం వెనుక కెసిఆర్ అవిశ్రాంత పోరాటం, ఆత్మీయ నాయకత్వం, మరియు ప్రజల పట్ల ఉన్న అచంచల నిబద్ధత నిలువెత్తు చరిత్రగా నిలిచింది. 2001లో తెలంగాణ రాష్ట్ర సమితి స్థాపనతో ప్రారంభమైన ఈ ఉద్యమం, 2014లో తెలంగాణ ఏర్పాటుతో విజయవంతమైంది. ఈ ఉద్యమానికి కెసిఆర్ నాయకత్వం చీకటి నుండి వెలుతురు వైపు ప్రజలను నడిపించింది. నిరాహారదీక్షలతో, నిరంతర ప్రసంగాలతో, పార్లమెంట్‌దాకా విన్నవిస్తూ, కెసిఆర్ ప్రజల గుండెల్లో ఒక స్ఫూర్తిగా నిలిచారు.కెసిఆర్ పాలనా లో తెలంగాణ అభివృద్ధి పథంలో దూసుకెళ్తోంది. నీటి, నిప్పు, నిధులు, నియామకాల్లో సమానత్వం కలిగించిన ఈ రాష్ట్రం %-% కలల తెలంగాణగా రూపుదిద్దుకుంటోంది. దీనికి మూలం కెసిఆర్ విన్నూత్న దృష్టికోణం, ప్రజల సంక్షేమం పట్ల ఆయన అంకితభావం.ఈ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని, కెసిఆర్ కి ఉద్యమ వీరులకు, రాష్ట్ర ప్రజలకు వందనాలు తెలుపుకుంటూ... తెలంగాణ తలెత్తి నిలవాలని ఆకాంక్షిస్తుము. ఈ కార్యక్రమం లో సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్ రైల్వే బోర్డు సభ్యులు యేల్తూరి స్వామి మాజీ వైస్ ఎంపీపీ తంగేడ నగేష్ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ తంగేడ మహేందర్ మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు కడారి రాజు మాజీ మండల అధ్యక్షులు పోరెడ్డి రవీందర్ రెడ్డి మండల యూత్ అధ్యక్షులు కొమ్మిడి మహిపాల్ రెడ్డి సోషల్ మీడియా మండల అధ్యక్షులు గుండేటి సతీష్ నేత మండల కార్యదర్శి జూపాక జడ్సన్ మైనారిటీ సెల్ అధ్యక్షులు మదార్ వోడితల యువసేన అధ్యక్షులు చిట్టి గౌడ్ మండల సీనియర్ నాయకులు గుండా ప్రతాప్ రెడ్డి దుగ్యాని సమ్మయ్య హింగే రాజేశ్వరరావు సాతూరి చంద్రమౌళి ఇరువాల సతీష్ జంగం రాజు హింగే శివాజీ కోరే రాజ్ కుమార్ రాజేశ్వర్ రావు బుస్సరీ శివాజీ ఉట్కూరి కార్తీక్ పాటి భాగవాన్ గౌడ్ అడ్డురి నవీన్ అడ్డురి అనీల్ అడ్డురి శ్రీకాంత్ మైస పవన్ తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు



**నిజాంపేట జూన్ 2 (మన వార్త ప్రతినిధి నరేందర్)**

నిజాంపేట మండల పరిధిలోని నగరం తండా గ్రామంలో సోమవారం గ్రామం మాజీ ఎంపిటిసి గుగులోత్ రవి నాయక్ ఆధ్వర్యంలో ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ను ఏర్పాటు చేయగా నిజాంపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వెల్దుర్తి వెంకటేష్ గౌడ్ మండల కాంగ్రెస్ నాయకుల చేతుల మీదుగా టోర్నమెంట్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరకంగా ఆరోగ్యవంతులుగా ఉండేందుకు ఈ క్రీడలు ఎంతో దోహదపడతాయన్నారు. గ్రామ యువకులు క్రీడా పోటీల్లో రాణించి మండల స్థాయి నుండి జిల్లా స్థాయిలో పాల్గొనిమంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు మాజీ ఎంపీపీ దేశెట్టి సిద్ధిరాములు, చప్పేట ముత్యం రెడ్డి,కొమ్మాట బాబు, దేవేందర్ నాయక్,వై వెంకటేశం,గురుగుల శ్రీనివాస్, గుమ్ముల అజయ్,మెట్టు వెంకట్, లక్ష్మా గౌడ్,వై వెంకటేశం,సుధాకర్,దేశెట్టి లింగం,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డును పరిశీలించిన సూపర్డెంట్ ఇంజనీర్ జగదీశ్వర్



**నిజాంపేట జూన్ 2 (మన వార్త ప్రతినిధి నరేందర్)**

నిజాంపేట మండల కేంద్రం నుండి చిన్న నిజాంపేట గ్రామం వరకు 2.2 కిలోమీటర్ల మేర 2 కోట్ల వ్యయంతో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు మంజూరు కాగా సోమవారం సూపరిండెంట్ ఇంజనీర్ జగదీశ్వర్,రోడ్డును పరిశీలించి కొలతలు చేపట్టారు.త్వరలోనే బీటీ రోడ్డ పనులు ప్రారంభిస్తామని రోడ్డుకు ఇరువైపులు ఉన్నటువంటి రైతులు రోడ్డుకు సహకరించాలని కోరారు. బీటీ రోడ్ నిర్మాణ పనులను దీపావళి వరకు పూర్తి చేస్తామని రైతులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ డిఈ పాండురంగారెడ్డి,పంచాయతీరాజ్ ఏఈ శరత్,కాంట్రాక్టర్ అనంతరెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వెల్దుర్తి వెంకటేష్ గౌడ్, పట్టణ అధ్యక్షులు కోమ్మట బాబు,జిట్టి మారుతి,గరుగుల శ్రీనివాస్, సుధాకర్,తదితరులు పాల్గొన్నారు.

# కల్వకుంటలో కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నిక



**నిజాంపేట జూన్ 2 (మన వార్త ప్రతినిధి నరేందర్)**

నిజాంపేట మండల పరిధిలోని కల్వకుంట గ్రామంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామఅధ్యక్షుడిగా రంగా రమేష్, ఉపాధ్యక్షుడిగా బొజ్జ భాస్కర్ గౌడ్, ఏకగ్రీవంగా ఎన్నుకున్నామన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాపై నమ్మకం ఉంచి గ్రామ అధ్యక్షులు ఎన్నుకున్నందుకు ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు,కు మండల అధ్యక్షుడు వెల్దుర్తి వెంకటేష్ గౌడ్,కు గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మసూద్ అలీ,మోహన్ రెడ్డి,కొండల్ రెడ్డి,శ్రావణ్,చింటూ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన పార్టీ...

**-తెలంగాణ చౌక్ లో జాతీయ జెండాను ఆవిష్కరించిన చల్మెడ...**

**-ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు....**

**వేములవాడ జూన్ 02 (మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్)**

తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన పార్టీ భారత రాష్ట్ర సమితి పార్టీ అని, ఆనాడు కెసిఆర్ కొట్లాడి తీసుకువచ్చిన స్వరాష్ట్రంలో వారి పదేళ్ల పాలనలో ప్రజలు సుభిక్షంగా ఉన్నారని, ఆనాటి రోజులు మళ్ళీ రావాలని కోరుకుంటూ జూన్ 2 సోమవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను తెలంగాణ చౌక్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు చేతుల మీదుగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రదాత %ద% తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రివర్యులు కేసీఆర్ స్వరాష్ట్రం వస్తేనే మన బ్రతుకులు ఉంటాయని వారు భావించి 2001 లో పార్టీ స్థాపించి సుదీర్ఘకాలంగా 13 సంవత్సరాలు పోరాటం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని కెసిఆర్ తీసుకవచ్చారన్నారు. ప్రతి సంవత్సరం జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఎంతో ఘనంగా జరుపుకుంటామన్నారు. కెసిఆర్ పదేళ్ల పాలన తర్వాత అబద్ధాల హామీలతో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టి తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను మరచి వారిపై సవతి తల్లి ప్రేమ చూపిస్తుందన్నారు. ప్రజలు మేము మోసపోయామని మళ్లీ ఎన్నికలు వస్తే తెలంగాణ తీసుకువచ్చిన కేసీఆర్ని ముఖ్యమంత్రిగా చూడాలని ప్రజలు కోరుకుంటున్నారని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, కేడీసీసీ బ్యాంకు డైరెక్టర్ ఏనుగు తిరుపతిరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి రాజు, సెస్ డైరెక్టర్ హరి చరణ్ రావు, మాజీ కౌన్సిలర్లు నిమ్మిశెట్టి విజయ్, సిరిగిరి చందు, నాయకులు నీలం శేఖర్, వెంగళ శ్రీకాంత్ గౌడ్, ఈర్లపల్లి రాజు, అంజద్ పాషా, చేపూరి రవీందర్, మాడిశెట్టి కృపాల్, వెంకట్ రెడ్డి, వాసాల శ్రీనివాస్, మల్లేశం, మండల అధ్యక్షులు గోస్కుల రవి, నాయకులు మ్యాకల రవి, ఆర్ సి రావు, గడ్డం హనుమాన్లు, నాయకులు సుంకపాక రాజు, సత్యం, పోతూ అనిల్ కుమార్, సందీప్, మధు, దేవరాజు, హరీష్, రాకేష్, దిలీప్, సాయి, ఫెరోజ్, అసద్, ఉమర్, రఫీ, మాజీ సర్పంచులు సుమన్, శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు, తెలంగాణ ఉద్యమకారులు, అభిమానులు తదితరులు ఉన్నారు.

# ఘనంగా డాక్టర్ లింగం సార్ జన్మదిన వేడుకలు



**గజ్వేల్ జూన్ 02( మన వార్త ప్రతినిధి జీ మురళి)**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో డాక్టర్ లయన్ లింగం సార్ జన్మదినం సందర్భంగా సోమవారం లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ, ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ లింగంకు శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా, లయన్ నంగునూరి సత్యనారాయణ, లయన్ పరమేశ్వర చారి, లయన్ మల్లేశం గౌడ్ మాట్లాడుతూ, డాక్టర్ వృత్తిలో కొనసాగుతూ సమాజ సేవే పరమావధిగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వివిధ సేవా కార్యక్రమాలకు సహకరిస్తున్న డాక్టర్ లింగం సార్ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు, ఈ కార్యక్రమంలో కొండ పోచమ్మ దేవస్థానం మాజీ డైరెక్టర్ అయిత సత్యనారాయణ,డాక్టర్ కుమారస్వామి, గుడాల రాధాకృష్ణ, దొంతుల సత్యనారాయణ, టీచర్ నర్సింలు, విజయ్ భాస్కర్, మధు, డాక్టర్ లింగం కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మేనిఫెస్టోలో పెట్టిన12 అభివృద్ధి కార్యక్రమాలను అమలుపరుస్తాం :బాపురాజు ప్యానెల్



**తెలంగాణ స్టేట్ బ్యూరో, భాస్కర్ చారి, జూన్ 2, మనవార్త.**

చిన్న క్రాంతి కాలనీ అభివృద్ధికి మేనిఫెస్టోలో పెట్టిన 12 అభివృద్ధి కార్యక్రమాలను అమలుపర్చడం కోసం నేను కృషి చేస్తామని చిన్న క్రాంతి కాలనీకి నూతనంగా ఎన్నుకోబడ్డ అధ్యక్షుడు బాపు రాజు అండ్ ప్యానెల్ తెలిపారు. ఆదివారం జరిగిన బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ చెంగిచెర్ల చిన్న క్రాంతి కాలనీ ఎన్నికలు కట్టుదిట్టమైన ఏర్పాట్లతో ముగిసాయి. ఈ ఎన్నికల్లో అధ్యక్షునిగా బాపురాజు, ప్రధాన కార్యదర్శిగా రాజేందర్ రెడ్డి, ట్రెజరర్ గా వీరమల్ల శివకుమార్ అధిక మెజార్టీతో గెలుపొందారు. ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ మా గెలుపుకు కృషి చేసిన నా ప్రతీ ఒక్క కాలనీ సభ్యునికి కృతజ్ఞతలు తెలిపారు. కాలనీలో ఎలాంటి సమస్యలు ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని వాటిని పరిష్కరించే దిశగా అధికారులతో మాట్లాడి కృషి చేస్తామని తెలిపారు. ముఖ్యంగా మన కాలనీలో ముఖ్యంగా ఉన్నటువంటి రోడ్లు, డ్రైనేజీలు వివిధ సమస్యల విషయంలో అధికారులతో నాయకులతో మాట్లాడి పరిష్కరిస్తామని తెలిపారు. మమ్మల్ని ఎన్నుకున్న కాలనీ వాసులకు మరో మారు ధన్యవాదాలు తెలిపారు. గెలుపొందిన కమిటీ సభ్యులను కాలనీవాసులు శాలువాలతో సత్కరించారు. అనంతరం బాణసంచా కాల్చి ఊరేగింపు చేపట్టారు. ఈ కార్యక్రమంలో చిన్న క్రాంతి కాలనీ సభ్యులు పాల్గొన్నారు.

# అమరులకు నివాళులర్పిస్తున్న జర్నలిస్టులు



**సిరిసిల్ల జూన్ 02 ( మన వార్త ప్రతినిధి)**

ఎందరో అమరుల త్యాగ ఫలితంగా పురుడు పోసుకున్న తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో సోమవారం తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ ప్రాంతంలో గల అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో అమరులైన త్యాగధనులకు ఘనంగా నివాళులర్పించారు అనంతరం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. తెలంగాణ తల్లి విగ్రహం వరకు పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా టియుడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షులు, జిల్లా అధ్యక్షులు లాయక్ పాషా మాట్లాడుతూ ఎందరో మహానుభావుల ఆత్మ బలిదానాల పునాదులపై ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం, తెలంగాణ అమరుల ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని కోరారు. కార్యక్రమంలో టెంజు జిల్లా అధ్యక్షులు ఇరుకుల ప్రవీణ్, టియుడబ్ల్యూజే ప్రధాన కార్యదర్శి సామల గట్టు లతోపాటు యూనియన్ సీనియర్ నాయకులు, పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు పాల్గొన్నారు.

## క్రైస్తవ సమాజం ఏర్పాటు చేసినందుకు కాంగ్రెస్ నాయకులను సన్మానించిన క్రైస్తవులు




**హనుమకొండ జూన్02(మనవార్త ప్రతినిధి):** కాంగ్రెస్ ప్రభుత్వం సబ్బండ వర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తుందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రైస్తవుల సంక్షేమం కోసం పాటు పడుతున్నారని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. హనుమకొండ సెంటినరీ బాప్టిస్టు చర్చిలో నిర్వహించిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ క్రైస్తవ సమాజం ఏర్పాటు చేసిన కృతజ్ఞత అభినందన సభకు వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ. ప్రస్తుత కాలంలో మనుషులు అంతరిక్షంలోకి వెళుతున్నారు, చంద్ర మండలంలోకి వెళుతున్నారు కానీ ఒక మనిషి చనిపోతే పూడ్చిపెట్టడానికి 6 అడులగు స్థలం దొరకని పరిస్థితిలో ఉన్నామంటూ ఎంపీ ఆవేదన వ్యక్తం చేశారు. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి లేదని క్రైస్తవుల కోసం మూడెకరాల గ్రేవ్ యార్డ్ స్థలం కేటాయించడం జరిగిందని తెలియజేశారు. బిజెపి భారతదేశాన్ని సైతాన్ లా పట్టి పీడిస్తుందని ఎంపీ డా. కడియం కావ్య విమర్శించారు. మణిపూర్ లో క్రైస్తవులపై జరుగుతున్న దాడులను ప్రపంచానికి తెలియకుండా బిజెపి కప్పిపెడుతుందని అన్నారు. క్రైస్తవులను ఏ విధంగానైనా సరే అణిచివేయాలని చూస్తున్న బిజెపికి బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. క్రైస్తవులంతా ఏకతాటిపైకి వచ్చి సెక్యులర్ పార్టీ అయిన కాంగ్రెస్ పార్టీని రానున్న రోజుల్లో గెలిపించుకోవాలని ఎంపీ పిలుపునిచ్చారు. గ్రేవ్ యార్డ్ కొరకు శ్రమించిన ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి కి ఈ సందర్భంగా ప్రతి ఒక్కరు కృతజ్ఞతలు తెలియజేయాలన్నారు. గ్రేవ్ యార్డ్ లో సెంట్రల్ లైటింగ్, గార్డెనింగ్, ఇతర అవసరాలకు తన ఎంపీ లాడ్స్ నుండి నిధులు కేటాయిస్తానని ఎంపీ తెలియజేసారు. క్రైస్తవులకు అండగా తానున్నానని, అన్నివేళలా క్రైస్తవుల సంక్షేమం కోసం కృషి చేస్తానని ఎంపీ డా.కడియం కావ్య అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ క్రైస్తవ సంఘ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జనగామ జిల్లాలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ పాల్గొన్న ప్రభుత్వ విప్




**-ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య...**

**-ఫైర్ ఇంజన్ వాహనాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్...**

**యాదాద్రి భువనగిరి జిల్లా జూన్ / 02 / మన వార్త జిల్లా ప్రతినిధి**

జనగామ జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో సోమవారం రోజు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య పాల్గొన్నారు. ముందుగా కలెక్టర్ రిజ్వాన్ పాషా , ఇతర అధికారులు పువ్వుల బొకే తో స్వాగతం పలికారు. ఆతర్వాత తెలంగాణ రాష్ట్ర సాధనకోసం అమరవీరుల స్థూపం వద్ద పూలమాల సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఆ తర్వాత తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలపించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జనగామ జిల్లాలో చేసిన అభివృద్ధి సంక్షేమంపై సందేశాన్ని జనగామ జిల్లా ప్రజలకు వివరించారు. ఆ తర్వాత తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ సందర్భంగా అధికారులకు నిర్వహించిన క్రీడా పోటీలకు సంబంధించిన బహుమతులను అందజేశారు. అదే విధంగా సీఎం కప్ లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అవార్డులు అందజేశారు. పలువురికి ఇందిరమ్మ ఇళ్ల కు సంబంధించిన ఉత్తర్వులను అందజేసారు. విద్యార్థులు చేసిన సాంస్కృతిక నృత్యాలు కార్యక్రమాలను వీక్షించి వారిని అభినందించారు. ఏర్పాటు చేసి స్టాల్స్ ని వీక్షించారు. ఆ తర్వాత ఫైర్ ఇంజన్ వాహనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జరుగుచున్న విచ్చేసిన జిల్లా ప్రజలకు ., ప్రజా ప్రతినిధులకు , జిల్లా న్యాయమూర్తులకు , సమర యోధులకు , అధికారులకు , అనధికారులకు , పాత్రికేయులకు , విద్యార్థులకు , జిల్లా ప్రజలందరికి హృదయపూర్వక శుభాకాంక్షలు. తెలిపారు. దశాబ్దాల కల తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం. ఆరు దశాబ్దాల పోరాటం , అ త్యాగాల ఫలంగా 2014 జూన్ 2న 29వ రాష్ట్రంగా తెలంగాణ ఏర్పడింది. రాష్ట్ర వ్యాప్తంగానే కాదు. ప్రపంచం నలుమూలలో ఉన్న తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకలను ఘనంగా జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా వారందరికీ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రాన్ని భారత దేశంలోనూ , ప్రపంచస్థాయిలో అగ్రస్థానంలో నిలిపేందుకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగా రైజింగ్-2047 విజన్ తో ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోంది. తెలంగాణ రాష్ట్రాభివృద్ధికి ఆర్థిక , సామాజిక , పరిపాలన రంగాల్లో ఆదర్శవంతమైన లక్ష్యానిక తెలంగాణ రైజింగ్ -2047 విజన్ డాక్యుమెంట్ ను రూపొందించినట్టు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఇటీవల జరిగిన నీతి అయోగ్ సమావేశంలో వెల్లడించారని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలను నిరుపేదలకు అందించడంతో పాటు జిల్లాలో జరిగే వివిధ కార్యాక్రమాలను విజయవంతంగా పూర్తి చేయడంలో జిల్లా యంత్రాంగం విశేషంగా కృషి చేసిందని , గత సంవత్సరం ఆగష్టు 29 న జిల్లాలో జరిగిన గవర్నర్ పర్యటన , ఈ సంవత్సరం మార్చి 16 న స్టేషన్ ఘనపూర్ లో జరిగిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రజా పాలన ప్రగతి బాట కార్యాక్రమాన్ని కలెక్టర్ ఆధ్వర్యంలో వివిధ శాఖల అధికారులు వారికి కేటాయించిన విధులను భాధ్యతాయుతంగా నిర్వహించి విజయవంతం చేశారన్నారు. జిల్లాలో వివిధ సంక్షేమ పథకాలను పక్కాగా అమలు చేసేందుకు నిరంతరం సమీక్షలు , పర్యవేక్షణ చేస్తున్న జిల్లా కలెక్టర్ కు అదనపు జిల్లా కలెక్టర్ల లకు శాంతి భద్రతల పరిరక్షణలో నిరంతరం నిమగ్నమవుతున్న డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీస్ , అసిస్టెంట్ కమీషనర్ అఫ్ పోలీస్ లకు , ఇతర పోలీస్ అధికారులకు , సిబ్బందికి అభినందనలు తెలిపారు. వివిధ ప్రచార మాధ్యమాల ద్వారా నిరంతరం ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు వివరించి , వారికి అవగాహన కల్పిస్తూ ప్రభుత్వ పథకాల ఫలాలు చివరి గడపకు చేరేలా తమ వంతు సహకారం అందిస్తున్న ప్రింట్ , ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు నా ధన్యవాదాలు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బాల హ, బాలికలకు ఆశీస్సులు..అందరికి శుభాకాంక్షలు తెలిపారు.

# 3 కోడెల మరణం, మరో 6 కోడెలు పరిస్థితి విషమం



**-గోశాలలో ప్రస్తుతం 16 కోడెలకు అనారోగ్యం...**

**-అకాల వర్షాలు, అనారోగ్య పరిస్థితుల కారణంగా కోడెలు మృత్యువాత...**

**-తిప్పాపూర్ లోని గోశాలలో కోడెలు హెల్త్ బుల్లెట్ విడుదల చేసిన జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి...**

**వేములవాడ జూన్-02: ( మన వార్త ప్రతినిధి )**


తిప్పాపూర్ లోనే గోశాలలో అనారోగ్యంతో బాధపడుతున్న మరో 3 కోడెలు మరణించాయని, 6 కోడెల పరిస్థితి విషమంగా ఉందని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అకాల వర్షాలు అనారోగ్య పరిస్థితుల కారణంగా తిప్పాపూర్ లోని గోశాలలో మొదట 8 కోడెలు మరణించగా జిల్లా యంత్రాంగం వెంటనే అప్రమత్తమై 5 వెటర్నరీ డాక్టర్లతో కూడిన 12 మంది వైద్య బృందం ఏర్పాటు చేసి గోశాలలోని పశువులను పరిశీలించడం జరిగింది. రెండవ రోజు అనారోగ్య కారణంతో మరో 5 కోడెలు మరణించాయి. అనారోగ్యం పాలైన 20 పశువులను ప్రత్యేకంగా చికిత్స అందించి వాటిలో 16 పశువుల ప్రాణాలు రక్షించామని, రెండవ రోజు మరో 4 కోడెలు మరణించాయని అన్నారు. ఆదివారం సాయంత్రం నుండి సోమవారం వరకు మరో 3 కోడేలు మరణించాయని, గోశాలలో ఉన్న 1300 పశువులలో మరో 4 కోడెలు అనారోగ్యం పాలయ్యాయని, ప్రస్తుతం మొత్తం 16 పశువులు అనారోగ్యంతో బాధపడుతున్నాయని, వీటిలో 6 %ఎశీవశ్రీబ% పరిస్థితి విషమంగా ఉందని, వీటిని బ్రతికించేందుకు వెటర్నరీ డాక్టర్లు తీవ్రంగా కృషి చేస్తున్నారని, అవసరమైన ఫ్లుయిడ్స్, మందులు అందిస్తున్నారని, వైద్యులు అందించే చికిత్సకు ఆ కోడెలు స్పందించడం లేదని తెలిపారు. గోశాలలో మొత్తం 20 కోడెలు అనారోగ్య పరిస్థితులతో మరణించాయని, ప్రస్తుతం 16 కోడెల అనారోగ్యంతో ఉన్నాయని, 5 వెటర్నరీ వైద్యుల బృందం గోశాలలో ఉండి సేవలు అందిస్తున్నారని , మిగిలిన కోడెలు ఆరోగ్యంగా ఉన్నాయని అన్నారు. పచ్చగడ్డి సరఫరా కాంట్రాక్టర్ తో చర్చలు జరిపి రోజు సరఫరా చేసే ఒక ట్రాక్టర్ గడ్డికి బదులు, నేటి నుంచి రెగ్యులర్ గా రోజు 10 టన్నుల (5 ట్రాక్టర్) గడ్డి వచ్చేలా ఏర్పాట్లు చేసుకున్నామని తెలిపారు. సామాజిక మాధ్యమాల్లో వస్తున్న అసత్య ప్రచారాలను రాజన్న స్వామి భక్తులు నమ్మవద్దని, కోడెల ఆరోగ్య సంరక్షణకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి ఆపకుండా పేర్కొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు మంజూరి పత్రాల పంపిణి కార్యక్రమం



**జూన్02బీ హన్మకొండ జిల్లాబీ పరకాల పట్టణం (మన వార్త ప్రతినిధి రమేష్)**

కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో నెరవేరుతున్న పేదవాడి సొంతింటి కల దశాబ్ద కాలం తర్వాత ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను లబ్ధిదారులకు అందజేసిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి. పరకాల పట్టణ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డు నందు పరకాల నియోజకవర్గం లోని అర్హులైన లబ్ధిదారులకు జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య, కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాంరెడ్డి, టిపిసిసి ఉపాధ్యక్షులు దొమ్మటి సాంబయ్య , అధికారులతో కలిసి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరి పత్రాలను పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం రోజు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రొసీడింగ్ కాపీలను పంపిణీ చేయడం సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు అర్థమయ్యే విధంగా స్టాల్స్, ఫ్లెక్సీల రూపంలో ఏర్పాటు చేసిన వారిని అధికారులతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. ఇప్పటివరకు నియోజకవర్గ వ్యాప్తంగా 3500 ఇందిరమ్మ ఇండ్లు,కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్ లో భూములు కోల్పోయిన బాధితులకు 863 ఇండ్లు మంజూరు అయ్యాయని తెలిపారు. పేదింటి సొంత కళ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలోనే సాధ్యమవుతుంది,గత ప్రభుత్వ పాలకుల నిర్వాహకం వల్ల ధనిక రాష్ట్రం అప్పుల కుప్పగా మారిందని అన్నారు. భారత దేశంలోనే రూ.5 లక్షలతో నిరుపేదల సొంతింటి కల నెరవేర్చే ఏకైక పథకం అని అన్నారు. తెలంగాణ స్ఫూర్తిని తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న వారిని అభినందిస్తూ అమరులైన వారికి నివాళులర్పిస్తూ పండుగ వాతావరణం లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం దినోత్సవాన్ని



జరుపుకుంటున్నాం అని అన్నారు. పరకాల నియోజకవర్గంలోని అర్హులైన లబ్ధిదారులకు ప్రాధాన్యత క్రమంలో దశలవారీగా ఇందిరమ్మ ఇండ్లను అందజేస్తామన్నారు. తెలంగాణ రాష్ట్రం ఇస్తే ఆంధ్రాలో కాంగ్రెస్ పార్టీ పూర్తిగా తుడిచిపెట్టుకు పోతుందని అన్నప్పటికీ కూడాతెలంగాణ రాష్ట్రం ఇచ్చింది తల్లి సోనియమ్మ అని,పార్లమెంటులో బిల్లు పెట్టినప్పుడు ఫామ్ హౌస్ లో పడుకున్నావారు,తెలంగాణ తెచ్చింది మేమే అని కొన్ని సంవత్సరాలు పాలిచ్చి ఇదంతా దోచుకుని దనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చారు అని తెలిపారు. తెలంగాణ వస్తే రైతులు బాగుపడతారని ఆశిస్తే ఐదు ఆత్మహత్యలలో దేశంలోనే మూడవ స్థానంలో బీఆర్ఎస్ పాలకులు తెలంగాణను నిలిపారు అని అన్నారు.